ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 26 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 199 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్

హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో

మిగతా 2లో..

ఈవీఎంలలో అవకతవకలు జరిగాయి

మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి
శివసేన ఎంపీ సంజయ్ రౌత్

న్యూఢిల్లీ,నవంబర్25(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల వేళ ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. బ్యాలెట్ పేపర్లను వాడి మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు

మిగతా 2లో..

ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం

- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ
- రేపటికి వాయిదా పడ్డ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ,నవంబర్25(ప్రజాజ్యోతి): ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు

మిగతా 2లో..

స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం

- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- కేటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్,నవంబర్ 25(ప్రజాజ్యోతి): అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా

మిగతా 2లో..

సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- మహారాష్ట్రలో తగిన బుద్ధిచెప్పారు
- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు?
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం
- మహబూబాబాద్ మహాధర్నాలో కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే

మిగతా 12లో..

రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే

మిగతా 2లో..

ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు
జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు

న్యూఢిల్లీ,నవంబర్25(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు.

మిగతా 12లో..

శివసేన శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే

ముంబై,నవంబర్25(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ

మిగతా 12లో..

కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కళాశాలకు బాసట
రూ. 4 కోట్ల విరాళం ఇచ్చిన దొడ్ల డైరీ

హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి): పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ. 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ ప్రతినిధి బీ.వీ.కే. రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి అయిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అందించారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర , బాలికల వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ

మిగతా 12లో..

కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్యర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



సంపాదకీయం

వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..

నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే. పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్ఎస్ఎస్ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం,
సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ
పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్-రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు ఎజెండా
చర్చించాలి

మొదటిపేజీ తరువాయి..

జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

ఈవీఎంలలో అవకతవకలు జరిగాయి

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాలని సంజయ్ రౌత్ సోమవారం డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి 288 స్థానాలకు గాను 230 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ 46 స్థానాలను గెలుచుకుంది. శివసేన (యూబీటీ) 95 సీట్లలో పోటీ చేయగా కేవలం 20 మాత్రమే గెలుచుకుంది. దీనిపై ముంబైలో సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడారు. ఈవీఎంలకు సంబంధించి తమకు దాదాపు 450 ఫిర్యాదులు అందాయని తెలిపారు. పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఈ అంశాలపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ ఎన్నికలు న్యాయబద్ధంగా జరిగాయని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. అందుకే ఫలితాలను పక్కనబెట్టి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. కొందరు మహాయుతి అభ్యర్థులు భారీ తేడాతో విజయం సాధించడంపై సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. వారు చేసిన విప్లవాత్మక పనులు ఏమున్నాయని, అంత భారీ మెజార్టీతో వారు ఎలా గెలుస్తారని సంజయ్ రౌత్ అన్నారు. ఇటీవల పార్టీలు మారిన నేతలు కూడా ఎమ్మెల్యేలుగా గెలిచారని చెప్పారు. ఇది అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుడు తొలిసారిగా ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారని, దీనిని విస్మరించలేమని అన్నారు.

సీఎం రేసులో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే

ముంబై, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి అనూహ్య విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. అయితే, ఇప్పుడు సీఎం ఎవరన్నది..? ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ముఖ్యమంత్రి పదవికోసం దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే ఇద్దరూ పోటీ పడుతున్నారు. దీంతో ఎవరు సీఎం అవుతారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.
ఈ క్రమంలో తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. మహా తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే అజిత్ పవార్ మద్దతు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో 288 సీట్లకు మహాయుతి కూటమి 235 సీట్లు నెగ్గి విజయాన్ని కైవసం చేసుకుంది. అందులో బీజేపీ 132 సీట్లతో ప్రధాన పార్టీగా ఆవిర్భవించింది. అయితే అధికారం చేపట్టడానికి 145 మ్యాజిక్ ఫిగర్ కాగా, బీజేపీ దానికి ఎంతో దూరంలో లేదు. ఈ నేపథ్యంలో బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీసే ముఖ్యమంత్రి అవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే సీఎంగా షిండేనే కొనసాగించాలని బీజేపీలోని కొందరు నేతలు సూచిస్తున్నారు. ఈ సస్పెన్స్‌కు 24 గంటల్లో తెరపడే అవకాశం ఉంది. మరోవైపు మహారాష్ట్ర సీఎం ప్రమాణస్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

వరుడి మెడలో దండను లాక్కెళ్లిన ట్రక్ డ్రైవర్

లక్నో, నవంబర్ 25 (ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో ఓ పెళ్లి వేడుకలో ఊహించని సీన్ జరిగింది. మరికాసేపట్లో పెళ్లి జరుగుతుందనంగా.. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయల్దేరాడు. మెడలో కరెన్సీ దండతో డప్పు వాయిద్యాలు, డ్యాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళ్తున్నాడు. ఇంతలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. అటుగా వెళ్తున్న ఓమినీ ట్రక్ డ్రైవర్.. వరుడి మెడలోని కరెన్సీ మాలను లాక్కెళ్లిపోయాడు. ఈ ఘటన మీరట్‌లో చోటు చేసుకుంది. వెంటనే అప్రమత్తమైన వరుడు.. పెళ్లి మండపానికి బదులు మాల కోసం ఆ ట్రక్ డ్రైవర్ వెంట పరిగెత్తాడు. గుర్రం దిగి బైక్ ఎక్కాడు. హైవే వెంబడి ట్రక్‌ను వెంబడించాడు.

స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

మొదటిపేజీ తరువాయి..

అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

LOSS OF PASSPORT

I, RAYARAKULA NARESH S/O RAYARAKULA SARANGAPANI aged 35 Years, R/O H.No. 1-1/B, Block No.1 Nadikuda, Parkala, Warangal 506391 Lost my original Passport No. M1320267 Issued on 20-08-2014 during travel on 12-10-2024 from patancheru to shankarpally bus stop. If anybody found my said passport, please contact me on 7032581151.

DECLARANT.
RAYARAKULA NAR

రాజ్యాంగ పీఠిక కరపత్రాల ఆవిష్కరణ

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా పొలిటికల్ కన్వీనర్ వంగరి.ప్రవీణ్

ప్రజా జ్యోతి న్యూస్:(కాఘజ్ నగర్ రూరల్)
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం లోని బట్టుపల్లి గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా పొలిటికల్ కన్వీనర్ వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠిక కరపత్రాలను సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, జిల్లా సలహాదారులు డాక్టర్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ద్వారా ఆమోదం పొందిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది రేపటితో 74 సంవత్సరాలు అవుతుందన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగా లను క్షుణ్ణంగా అధ్యయనం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. 470 ఆర్టికల్స్, 25 అధ్యాయాలు, 12 షెడ్యూల్స్ తో గల భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. భారతదేశానికి సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర ప్రతిపత్తిని అందించిన ఘనత మన రాజ్యాంగానీదే అన్నారు. భారతీయులందరూ ఏలాంటి విభేదాలు లేకుండా శాంతియుతంగా జీవిస్తున్నారు అంటే రాజ్యంగా ఫలమే అని అన్నారు. భారతదేశంలో గల ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం పైన, రాజ్యాంగ పీఠిక పైన, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రాథమిక విధుల పైన మరియు చట్టాల పైన, పథకాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ స్థాయి వరకు భారత రాజ్యాంగం పైన, సహ చట్టం పైన, ఇతర చట్టాల, పథకాల పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సమాచార హక్కు చట్టం కార్యకర్తలపై మరియు సామాజిక కార్యకర్తలపై ఉందని, ప్రతి ఒక్క భారత పౌరుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రాథమిక విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని,

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడు కోవడం వలన ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని, దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్, అఖిల్, ఓం, నాగేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటిల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

బెల్లంపల్లి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లాబీ స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 8, 10, 12 సంవత్సరాల విభాగంలో బాలబాలికల అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో కృష్ణవేణి

టాలెంట్ స్కూల్ విద్యార్థులు 8 సంవత్సరాల విభాగంలో బి.వరుణ్ కుమార్ 3వ తరగతి స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించి, అదేవిధంగా 50 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ ను సాధించాడు. అండర్ 10 విభాగంలో యం. నిరూప్ 4వ తరగతి కిడ్స్ జావలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. అండర్ 12 విభాగంలో ఎన్ సహష్య 5వ తరగతి కిడ్స్ జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్ ను సాధించింది. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్ మరియు ప్రిన్సిపల్ ఎం రాజా రమేష్ లు క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి మల్లేష్ యాదవ్, సల్వల సంతోష్ లను అభినందించారు.

బిజెపి నాయకులు రామచందర్ హఠాన్మరణం

నివాళులు అర్పించిన కొయ్యల ఏమాజి

బెల్లంపల్లి, నవంబర్ 25(ప్రజా జ్యోతి)
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు అడ్డిచెర్ల

రామచందర్ ఈ రోజు ఉదయం గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందారు. ఉదయం నిద్రలేవగానే చెమటలు రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వెంటనే ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన మృత దేహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ పూల మాలతో నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన మృతి బిజెపి పార్టీకి తీరని లోటని తెలిపారు. బిజెపి నాయకులు కేశవ్ రెడ్డి, గోవర్ధన్, సంతోష్, శ్రావణ్, రాములు, అరవింద్, దూది ప్రకాష్, కమల, శీతల్, తిరుమల తదితరులు నివాళులు అర్పించారు.

ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ గారికి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు

బెజ్జూర్ నవంబర్ 25(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో సొమవారంనాడు ఆదివాసీ ఉద్యమ నేత ఉ

యిక సంజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అతని ఆత్మ శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించి ఆదివాసీ నాయకులు.అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జనరల్ సెక్రటరీ అత్రం భక్కయ్యమాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ మరణం ఆదివాసీ ప్రజానీకానికి తీరని లోటు, అతను ఆదివాసీ సమాజానికి 30 సంవత్సరాలు సేవలు అందించారు. నిరంతరం ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ముందుకు తీసుకెళ్తూ. సమస్యల గురించి అను నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, బెజ్జూర్ మండల సర్ మెడి కోడిపే శంకర్, ఆదివాసీ కొలవార్ బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు మెడి సత్తిస్, తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పోల్క వెంకటేష్, ఆదివాసీ నాయకులు ఎనుక శంకర్, తొర్రెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన గూండేగావ్ గ్రామస్తులు

నిర్మల్ టౌన్ నవంబర్,25(ప్రజాజ్యోతి)
భైంసా మండలంలోని గూండేగావ్ గ్రామానికి పునర్వాసం కల్పించాలని కోరుతూ

సోమవారం రోజున గూండేగావ్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వద్దని ఆర్ఆర్ ప్యాకేజ్ ప్రకారం మా ఊరుకి పునరావాసం కల్పించాలని కోరారు.ముంపుకు గురై పది సంవత్సరాలు గడిసిపోతున్న ప్రభుత్వం తమకు వసతులు కల్పించడం లేదని భారీ వర్షాలకు పంటలు నీటమునిగి,గ్రామం మునిగిపోతుందని, అన్ని తెలిసి కూడా అధికారుల నిర్లక్ష్యంతో తమకు అన్యాయం జరుగుతుందని వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు.ముంపుకు గురైన బాధితులకు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా అందజేయలేదని,తమ గోడు ఎవరు పట్టించుకోవట్లేదని,అవసరమైతే గ్రామస్తులమందరం కలిసి జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్కన్నా,రంగారావు పటేల్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

షిరిడీలో 'బాయిజమ్మ' వారి సాయి భోజన్

బెల్లంపల్లి, నవంబర్ 25(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ 5వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం షిరిడీలోని కండోభ దేవాలయం వద్ద గల సాయి ఆశ్రమ పాఠశాలలో ట్రస్ట్ మరియు దాతల సహకారంతో షిరిడిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ మహా కార్యక్రమం కోసం ట్రస్ట్ తరఫున సభ్యులు, సేవకులు 108 మందిమి రెండు రోజుల ముందుగానే షిరిడి కి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఏటా తాము

నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా షిరిడి కి వెళ్లి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టామని చెప్పారు. షిరిడీలోని సాయి ఆశ్రమ పాఠశాలకు వచ్చిన వందలాది మంది విద్యార్థులు భక్తులకు మరియు ఆలయ నిర్వహకులకు అన్నదానం నిర్వహించామని వివరించారు. ఈ సందర్భంగా వారు అన్నదానాన్ని స్వీకరించి భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

సనాతన ధర్మంలో భాగంగా సేవ

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ సనాతన ధర్మంలో భాగంగా ప్రతి సంవత్సరం శిరిడీలో అన్నదాన సేవ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగుతోందని వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమంలో భాగంగా నిత్యం పేద ప్రజలకు, విద్యార్థులకు, భక్తులకు, మారుమూల దళిత, గిరిజన, బలహీన, వెనుకబడిన తరగతుల వారికి అన్నదానం, చలికాలంలో దుప్పట్ల పంపిణీ వంటి సహాయ, సహకార కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు.

చాలా గొప్ప కార్యక్రమం

షిరిడీలో కండోభ దేవాలయం వద్ద గల సాయి ఆశ్రమ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా గొప్ప కార్యక్రమం అని సాయి ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు దుబల్ అభిమన్యు ఖండు అన్నారు. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వారు ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టడం గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారిని అభినందించారు.

బాయిజమ్మ నివాసం సందర్శన

అన్నదానం అనంతరం బాయిజమ్మ నివాస గృహం సందర్శించి షిరిడి సాయి మహిమలు, బోధనలు సేవలు ట్రస్ట్ వారికి చూపించడం జరిగింది. బాయిజమ్మ సాయి పేరు మీద అన్నదాన సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందని బాయిజమ్మ కుటుంబ సభ్యులు నీలేశ్ కోతే, పంకజ్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

మా ట్రస్ట్ కు మార్గదర్శకం

షిరిడి సాయిబాబా వారి బోధనలు, సేవా కార్యక్రమాలు బాయిజమ్మ సేవలు ట్రస్ట్ కు మార్గదర్శకమని ట్రస్టు వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. జగద్గురువు సాయిబాబాకే ఆకలి తీర్చి ఎంతో పుణ్యం గడిచిన బాయిజమ్మ పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి అన్నదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే భాగ్యం దక్కడం తమ పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

అన్నదానం చేద్దాం...

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం- అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ , ట్రస్ట్ సభ్యులు జక్కం నాగమణి తిరుపతి, నల్ల శ్రీనివాస్ ,సేవకులు, భోగే మధుకర్, లడ్డునూరి శ్రీనివాస్, ఐలయ్య, శేఖర్, మల్లేష్, హరిబాబు, కాంపల్లి స్నేహ సాయిరాజ్ కండోభ దేవాలయ నిర్వాహకులు సందీప్ మనోహర్ నగిరి, శ్రీ అజయ్ మనోహర్ నగిరే, దీపక్ మనోహర్ నగరి, అమూల్ కండోభ , నీలేష్ కోతే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి

బెల్లంపల్లి, నవంబర్ 25(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని మాదారం- 3 అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం

కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, పిల్లలు ప్రభుత్వ అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుశ్నపల్లి మీనా, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

కష్టపడి కాదు... ఇష్టపడి చదవాలి

క్రమశిక్షణ పట్టుదలతో చదివితేఉన్నత శిఖరాలకి

-చదువుతో సమాజంలో గుర్తింపు
-ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
-పరీక్షలు అంటే భయం వీడాలి
-అంకితభావంతో చదివితే అన్ని సాధ్యమే
-పోటీ పరీక్షల నిపుణులు

గొడిసెల రమణ గౌడ్ అల్లం సాయి కృష్ణ

బోథ్, నవంబర్ 25(ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థులకు సోమవారం రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల నిపుణులు గొడిసెల రమణ గౌడ్ అల్లం సాయి కృష్ణ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ కష్టపడి కాదు

ఇష్టపడి చదవాలని అంకితభావంతో చదివితే సాధించడం సులభమని పేర్కొన్నారు. ముఖ్యంగా పరీక్షలు అంటే భయం వీడాలని క్రమ శిక్షణ పట్టుదలతో చదివి సమాజంలో ఉత్తమమైన పౌరులుగా మారాలని తెలిపారు. అలాగే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ అమ్మానాన్నల ఉపాధ్యాయుల పేరు నిలబెట్టే విధంగా నడుచుకోవాలని సూచించారు. అంతేకాకుండా చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపునిస్తుందని గౌరవ మర్యాదలు చదువుకోవడం వల్లనే లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, షేక్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దయగల దాతలారా... ఆదుకోండి

-పేదవాడికి పెద్ద కష్టం
-మీకు తోచిన కాడికి ఆర్థిక సాయం చేయండి ఆసరా కండి
-రెండు కిడ్నీలు చెడిపోయి అపన్న హస్తం కోసం ఎదురుచూపు
-బతకాలని ఆరాటం మృత్యువుతో పోరాటం
-ఎదిగొచ్చిన చెట్టంత కొడుకు ని బ్రతికించుకోవాలని కన్నవారి తపన
-కిడ్నీ బాధితుడికి పెండ్లి అయి చిన్న పిల్లాడి ఆలన పాలన భారంగా
-తలకు మించిన కష్టాలను కన్నీళ్ళతో ఎదిరిస్తూ లోలోన మదన
-దాతలారా ఆదుకోండి ఆర్థిక అండ చేయితకండి
-కనిపించిన వారికి ఆదుకొని కనిపించే దేవుళ్ళు కండి
-ఆదుకోవాలని కన్నీళ్లతో కుటుంబం ఎదురుచూపు
-మూడు రోజులకు ఒకసారి రక్త మార్పిడి డయాలసిస్
-రెండు చేతులతో వేడుకుంటున్నాం చేయి చేయి వేయండి
-ఓ ప్రజా ప్రతినిధులారా మీ వంతుగా చేయూతనియ్యండి
-ఓ కన్న తండ్రి ఆర్తి ఆవేదనతో వేడుకుంటూ గజ్జల లక్ష్మయ్య

బోథ్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన గజ్జల లక్ష్మయ్య కుమారుడు గజ్జల శ్రీకాంత్ కు రెండు కిడ్నీలు చెడిపోయి మృత్యువుతో పోరాడుతున్నాడు. 30 సంవత్సరాల లోపు యువకుడు ఎధిగొచ్చిన చెట్టంత కొడుకును బ్రతికించుకోవాలని ఆరాటం పడుతున్న కన్నవారు. ఒకసారి వివరాల్లోకి వెళితే గజ్జల లక్ష్మయ్య కు ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడు శ్రీకాంత్ కిడ్నీలు చెడిపోయి ఆర్థిక అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం. కిడ్నీ బాధితుడికి వివాహమై నాలుగు సంవత్సరాలు అవుతుంది. కిడ్నీ వ్యాధి బాధితునికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడని మూడు రోజులకు ఒకసారి డయాలసిస్ రక్త మార్పిడికి నిర్మల్ వెళ్లి చేయించుకుంటున్నట్లు తెలిపారు. దాదాపుగా నాలుగు నెలలుగా కొనసాగుతున్నదని చెప్పారు. ఈ క్రమంలో అంతకుముందు అప్పు సప్పుచేసి ఉన్నదంతా రోగం నయం చేయడానికి మొదటగా ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయిందని బాధపడుతున్న కన్నవారు. ఇలా ఎదిగిన కొడుకు తగని వ్యాధితో బాధపడుతూ ఉండడం చూసి చలించిపోతున్న తల్లిదండ్రులు. ఈ వ్యాధి వారికి తలకు మించిన ఆర్థిక భారమై సహాయం కోసం ఎదురుచూస్తున్నది కుటుంబం. కాయ కష్టం చేసుకుని చిన్నపాటి వ్యవసాయంతో బతికిడిస్తున్న పేద కుటుంబం. ఆ తండ్రి దినదినం లోలోన మదనపడుతూ కుటుంబ పోషణభారం ఒకవైపు కొడుకు కిడ్నీలు చెడిపోయి దురవస్థ మరోవైపు దీనికి తోడు బాధితునికి వివాహం అయి కుమారుడు ఉండి ఆ పిల్లని ఆలనా పాలన మరొకవైపు ఆర్థిక కష్టాలు ఆ కుటుంబాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఆ కన్న తండ్రి ఆవేదనతో అర్థితో చేయి చాచి దయతో దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా తన కుమారునికి సహాయం చేయాలని వేడుకుంటున్నారు. ఆ కన్నవారికి ఆర్థిక సహాయం చేసి కనిపించే దేవుళ్ళుగా మారాలని రెండు చేతులెత్తి ఆసరా కావాలని ఆ పెదవులు ప్రార్థిస్తున్నాయి.

దయగల దాతలారా అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవండి ఆర్థిక అండదండలు సాధ్యమైనంతవరకు చేయండని మొరపెట్టుకుంటున్నారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే ఫోన్ పే నంబర్ 9014194440 గజ్జల శ్రీకాంత్

నా పేరు గజ్జల లస్మయ్య నాది దన్నూరు బి గ్రామం నాకు ఇద్దరు కుమారులు పెద్దవాడి పేరు గజ్జల శ్రీకాంత్ చిన్న వయసు రెండు కిడ్నీలు చెడిపోయి మృత్యువుతో పోరాడుతున్నాడు. నాకు వయసు అయిపోయింది. కాయ కష్టం చేసి బతకేటోల్లం రెక్కాడితే డొక్కాడని పరిస్థితి మాది. నా ఇంటికి పెద్ద దిక్కు నా కుమారుడు ఇన్నాళ్లు కష్టం చేసి కుటుంబ పోషణ కోసం కష్టపడి చివరకు రెండు కిడ్నీలు చెడిపోయి దాతల కోసం ఎదురు చూస్తున్నాం. నాకు హార్ట్ ఎటాక్ బాధితున్ని నా భార్య కు అనారోగ్యంతో బాధపడుతున్నది. అయ్యా మానవతా దాతలారా ఆర్థిక సహాయం చేసి నా కుటుంబానికి కొంత ఆర్థిక ఆసరవ్వండి. పేద కుటుంబం పెద్ద కష్టం తగని రోగం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాం.

ఆదిలాబాద్ లో ప్రజావాణి కి 63 దరఖాస్తులు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 25,(ప్రజా జ్యోతి)
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి ప్రజా ఫిర్యాదుల వి భాగంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ అబి గ్యాన్ మాలవీయ అర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 63 దరఖాస్తు లు వచ్చాయని,విద్యా ,వైద్యం, పంచాయితి, పెన్షన్, ఇండస్ట్రీ, ఉపాధి శాఖ లకు సంబందించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేస్తూ దర ఖాస్తుల ను క్షుణ్ణంగా పరిశీలిం చి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు.ఈ గ్రీవెన్స్ లో ఆర్ డి ఓ వినోద్ కుమార్, డిఆర్ డి ఓ సాయన్న, ట్రైనీ కలెక్టర్ తో పా టు దరఖాస్తు దారుల నుండి దరఖాస్తుల ను స్వీకరించారు. ప్రజావాణి లో జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

జడ్చర్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు .సోమవారం జడ్చర్ల లో డా.బి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల,శ్లోక పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో సేకరించిన వివరాలు డేటా ఎంట్రీ కలెక్టర్ పరిశీలించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన



వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ బ్రాహ్మణుగౌడ్ ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అడ్డాకుల, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):

దేవరకద్ర మండలం అడవి అజిలాపూర్ గ్రామంలో పోతురాజు, కోట మైసమ్మ, విగ్రహం, తంగేళ్ల మైసమ్మ, బొడ్రాయి (నాభిషిల) విగ్రహాల ప్రతిష్టాపన, పూజ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం పాల్గొని పూజలు చేశారు. అనంతరం

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతన గృహ ప్రవేశాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా: డాక్టర్ ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25:

డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,జర్నలిస్ట్ ల పై దాడులను తీవ్రంగా ఖండిస్తున్న అని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.ప్రభుత్వాన్నికి

ప్రజలకు మధ్య వారధి గా ఉంటు,నిజానిజాలను చెరవేస్తున్నా మీడియా పై దాడి చెయ్యడం అంటే మనమీద మనమే దాడి చేసుకుంటున్నట్లు అని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని వ్యవస్థ లోని లోపాలను ఎత్తి చూపే అధికారం భాధ్యత మీడియా పై ఉందని,అలాంటి సమయాల్లో వారిని బెదిరించడం వారిపై ధాడిచేయడం సరికాదని జర్నలిజం మీడియా పై దాడి చెయ్యడం సిగ్గుచేటని మీడియా పై దాడి చేయడం అంటే మన మీద మనమే దాడి చేసుకున్నట్లు అని ఇలాంటి చర్యలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవ్వడం సభ్య సమాజానికి మంచిది కాదని తలవంపులు తెచ్చే విధంగా ఉన్నాయని డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. అంత మాత్రమే కాకుండా ఎవరైతే జర్నలిస్టుపై దాడి చేయాలని చూసినారో అలాంటి వారిని వెంటనే పోలీస్ డిపార్ట్మెంట్ వారు అరెస్టు చేయాలని మాట్లాడడం జరిగింది.

నిషేధిత పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

నాగర్ కర్నూల్, నవంబర్ 25(ప్రజాజ్యోతి)

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం టోబాకు (పొగాకు) ఉత్పత్తులైన సిగరెట్,గుట్కా ఉపయోగించడం వల్ల దుష్పరిణామాల అంశంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు.పొగాకు వాడటం వల్ల 200 రకాల రసాయనాలు మానసిక శరీరం పైన దుష్పరిణామాలు ఏర్పడి కుటుంబాలు సమాజం చెడుదారి పడుతుందని వీటి వల్ల రోగాలు వచ్చి నోరు, పంటి, గొంతు, ఊపిరితిత్తులు, రక్తం క్యాన్సర్, వ్యాధులు సోకుతాయని, చెడు అలవాట్లకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.ఇలాంటి అలవాట్ల వల్ల విద్యార్థులు యువత చెడిపోతున్నారని, ప్రభుత్వం చే నిషేధించబడిన టొబాకో ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల చదువు పట్ల శ్రద్ధ చూపకపోయే అవకాశం ఉందని,నిషేధిత పదార్థాలను ఉపయోగించుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఉపాధ్యాయులు స్వరూపారాణి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవరాజు, శేఖర్, సంధ్య, జ్యోతి,హెల్త్ సూపర్వైజర్ వనజ, ఏఎన్ఎం రమాదేవి,ఆశాలు పాల్గొన్నారు.

అలరించిన భగవద్గీత కంఠస్థ పోటీలు

ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథం భగవద్గీత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని శిరిడి సాయి – సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు,మరియు మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి

రాములు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని అన్నారు.

అనంతరం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు ఆలపించి చక్కటి ప్రతిభను కనబరిచినారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు: శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి(శ్రీ సరస్వతి శిశు మందిరం) ప్రథమ స్థాయిలో, ఆశ్రిత యూకేజీ దయానంద విద్యా మందిర్ ద్వితీయ స్థాయిలో, రోషిని ఒకటవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్ తృతీయ స్థాయిలో,ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో,శరణ్య ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ద్వితీయ స్థాయిలో, మైత్రి ఐదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థాయిలో, మాధ్యమిక

స్థాయి విభాగంలో డి భార్గవి ఏడవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, జైష్మీ ఏడో తరగతి సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, రజిత ఏడవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ తృతీయ స్థాయిలో, ఉన్నత స్థాయి విభాగంలో మహాలక్ష్మి ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ ప్రథమ స్థానంలో, యు.మల్లేష్ సాగర్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, కే. హాసిని ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థానంలో, కళాశాల స్థాయి విభాగంలో హరికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో, శివ లీల అంబేద్కర్ పారామెడికల్ కళాశాల ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తేదీ పాలమూరు జిల్లా కేంద్రము విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్,మూర్తి, వి. నాగరాజ్, అక్షయ్,నరేష్ కుమార్, నవీన్,న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందూలాల్, రమేష్ రావు, కాలేశ్వర్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,రమేష్, కొలిమి రాములు, నాగప్ప, శివకుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మీ ఇంటి బిడ్డగా పని చేస్తా..

- చెరువులు, కట్టల అభివృద్ధి పేరుతో దోచుకున్న బిఆర్ఎస్ నాయకులు
- నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా
- 30వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ
- ఈనెల 30న పాలమూరులో జరిగే సీఎం. రేవంత్ రెడ్డి మీటింగ్ విజయవంతం చేద్దాం
- నపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా జ్యోతి):

తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న వనపర్తి నియోజకవర్గ ప్రజల ఇంటిబిడ్డగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాడు కేవలం రూ.67 వేల కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉండిందని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన తర్వాత రూ.7 లక్షల 20 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలు తీయించారని ఎమ్మెల్యే అన్నారు.నాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే పాలన కొనసాగించేవాడని, నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఎల్లవేళలా సెక్రెటరీ ప్రజలకు అందు బాటులో ఉంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఆదాయంలో

అట్టి అప్పుకు వడ్డీ కడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ఆయన అన్నారు.10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెరువులు కట్టలు అంటూ దోచుకున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి వనపర్తి పట్టణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్లు నిరుపేదలకు ఏ విధంగా ఉపయోగపడతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.అదే ప్రజాధనాన్ని పట్టణంలోని అభివృద్ధి పనులకు ఖర్చు చేసి ఉంటే పట్టణం నేడు కళకళలాడుతూ ఉండేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు, నిరుపేదలకు రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, రాయితీ వంట గ్యాస్ సిలిండర్లు, రుణమాఫీ, రైతు భరోసా ఇలాంటి పథకాలను అమలు చేసి నిరుపేదలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలకు ఏం చేయాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని ప్రాజెక్టులు కట్టడం ఇల్లు కట్టించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ముందంజలోనే ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు.

బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డును ఇవ్వబోతుందని, దాంతో అన్ని రకాల ప్రభుత్వ సేవా పథకాలను మనం పొందవచ్చునని ఆయన అన్నారు.10 సంవత్సరాలుగా నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ గాలికి వదిలేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 52,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.ప్రైవేట్ పరంగా సైతం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను స్థాపించి నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ కల్పన కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే వేల సంఖ్యలో టీచర్ల భర్తీ చేపట్టామని త్వరలోనే మరో డీఎస్సీ ప్రకటించి టీచర్లను భర్తీ చేయబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు, పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులు తయారీ లాంటి కార్యక్రమాలను చేపట్టి మహిళలను కోటీశ్వరులు చేయబోతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు.పింఛన్లు అందిస్తున్నామని చెప్పి పదేళ్లుగా పెండింగ్లో పెట్టిన అర్హతలు ఉన్న లబ్ధిదారులు అందరికీ అది త్వరలోనే పింఛన్ పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి ఇళ్లల్లో ఉన్న అన్నదమ్ముల మధ్య భూ తగాదాల చిచ్చు రగిలించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో భూ సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరిస్తుందని ఆయన వివరించారు.నాలుగు సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచ్,ఎంపీటీసీ, కౌన్సిలర్, జెడ్ పి టి సి లు అందరూ కాంగ్రెస్ పార్టీ వారే ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన ప్రతి ఒక్కరిని మీరు గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు.ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందే తప్ప ముందుకెళ్లదని దయచేసి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా పాటుపడాలని ఆయన సూచించారు.ఈనెల 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని,ఇట్టి మీటింగును విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

తాగునీటీ పరిష్కరానికి రూ.73 కోట్లతో నిర్మాణాలు

అమృత్ స్కీం ద్వారా వనపర్తి నియోజకవర్గంలో రూ.73 కోట్ల రూపాయలతో తాగునీటి అదనపు నిర్మాణాలను చేపడుతున్నామని,దాంతో భవిష్యత్తు 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య రాకుండా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 379 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 3కోట్ల 79లక్షల 43వేల 964 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.అదేవిధంగా 229 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 44లక్షల 91వేల 500 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్, పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సింగిల్ డైరెక్టర్లు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు తరలిరండి

మాలల సింహగర్జన వాల్ పోస్టర్ విడుదల

వంగూరు, నవంబర్ 25(ప్రజా జ్యోతి):

డిసెంబర్ 1 తేది న హైద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్ లోమాల మహానాడు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి,ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది, భారీ బహిరంగ సభ కు వెళదిగ తరలి వచ్చి విజయవంతం చేయాలని అచ్చంపేట డివిజన్ ఎస్సి వర్గీకరణ

వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం, పిలుపు నిచ్చారు... ఈ రోజు మాలల ముఖ్య కర్తల సమావేశం వంగూర్,మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిర్మలే స్ ఇంటి దగ్గర నిర్వహించడం జరిగింది,సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు...

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎనుపోతుల అనిల్, మందరీ ప్రభాకర్, సాల్వాది అంతయ్య, దొడ్డివిష్ణు.ఎర్ర తిరుమలేష్ సాల్వధి నందు, ముద్ద మల పాండు, కాలే చెన్నయ్య, దొడ్డి భగవంతు, నారాయణ పుల్ల య్య పెరుముల శివ పున్నంశ్రీశాలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ మబ్బు వెంకటయ్య మబ్బు అంజయ్య వర్ష వెంకటయ్య తదితరలు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

బ్లడ్ దొరకక ఇబ్బంది పడ్డా పేట ఆశ వర్కర్ అరుణ

బ్లడ్ దొరక యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించిన అరుణమ్మ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్25:

నారాయణపేట జిల్లా కేంద్రం కోటకొండ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కనకయ్య రక్తహీనతతో పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ అడ్మిట్ అవ్వడం జరిగింది.డాక్టర్స్ వెంటనే అతనికి ఏ పాజిటివ్ బ్లడ్ కావాలని నిర్ణయించడంతో దిక్కుతోచని స్థితిలో ఆమె యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక

అధ్యక్షులు కాగితాల మదును ఆశ్రయించడంతో వెంటనే స్పందించి క్షణాలో శివకుమార్ తో రక్తదానం చేయించి కనకయ్యకు జరిగింది. ఒక మనిషి ప్రాణాన్ని కాపాడటానికి ఆరోగ్యవంతమైన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,జిల్లా ప్రెసిడెంట్ శివ,సతీష్, రమేష్ నాయక్, శిరీష,నందిని, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

(ప్రజా జ్యోతి)వంగూర్ నవంబర్ 25

సర్వారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా వారిదాన్యం కోనుగోలు కేంద్రం కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్రావు ప్రారంభించారు ఆ గ్రేడ్ 2320/- రూపాయలు మరియు బి గ్రేడ్ 2300 రూపాయలు సోనా ధాన్యానికి 500 రు. లు బోనస్ వర్తిస్తుంది,మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ గ్రామ సంఘము అధ్యక్షురాలు సరిత కాంగ్రెస్ నాయకులు జనార్దన్ , ఎమ్మార్వో మురళీ మోహన్ సార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎంపిడిఓ విజయభాస్కర్, ఏపిఎం చంద్రయ్య, సీసీ శంకర్, వివో ఏ విమల రైతులు పాల్గొన్నారు

గిరిజనులపై దాడి అమానుషం

- పబ్బం గడుపుకుంటున్న లంబాడీ కుల సంఘాల ప్రతినిధులు
- జాదవ్ రమేష్ నాయక్

మరిపెడ,నవంబర్25(ప్రజాజ్యోతి) లగచర్లలో అమాయక గిరిజన రైతులపై మోపిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, గిరిజనులను అరెస్టు చేసి సంగారెడ్డి జైల్లో మగ్గుతుంటే గిరిజన ప్రజాప్రతినిధులు చలి కుంపటి దగ్గర కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు చలికుంపటి కాచుకుంటూ జాతికి ద్రోహం చేస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఒక ప్రకటనలో ధ్వజం ఎత్తారు.జాతి మీద చిత్త శుద్ధి ఉంటే పార్టీ లకు ప్రభుత్వానికి సింహ స్వప్నం లాగ మారాల్సిన ప్రతి పక్షం పాత్ర పోషించాల్సిన కొన్ని లంబాడీల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మరియు బీఆర్ఎస్ పార్టీ నేతలకు బానిసత్వం చేస్తూ కాన్షిరాం చెప్పిన చెంచా లకే చెంచాలుగా తయారు అయ్యారు అని దుయ్యబట్టారు. ఈ సందర్భముగా కన్షిరాం చెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది దేశం లో ఉన్న బహుజన కుల సంఘాలు ఒక చేతి తో అడుక్కొని పబ్బము గడుపుకుంటే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కుల సంఘాలు రెండు చేతులతో ఆడుక్కొని పబ్బము గడుపుకుంటున్నాయి అన్న మాటలను నిజం చేస్తూ లంబాడీ కుల సంఘాల నాయకులు తీరు ఉంది అని ఎద్దేవా చేసారు. కొడంగల్ లంబాడీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది కొడంగల్ లో మీ పరిశ్రమకు కావాల్సిన భూమి నీ అంత పెద్ద ఆసామి ఎవరు అంటే వారి భూమి లాక్కోవాలని, లేకుంటే మీ ఊరిలో ఆ పరిశ్రమ పెట్టుకోవాలి అని సూచించారు, ఈ రాష్ట్రం లో ఎవరు అయిన వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు అంటే అది కేవలం లంబాడీ జాతి కాబట్టి అటువంటి వాటి వారిని ప్రోత్సహించి వ్యవసాయాన్నిమెరుగుపరుచుకోవాలని సూచించారు.రాష్ట్రం మొత్తం మీద దున్నలేని వారి భూమి నీ లంబాడీ రైతులు దున్నుకుంటారు అని అలా తక్కువ భూములు ఉన్న ఆ రైతులకు భూమి నీ సూచించి ప్రభుత్వమే కౌలు కు తీసుకొని లంబాడీ రైతులకు ఇవ్వాలి అని సూచించారు.లంబాడీల ఐక్య వేదిక డిమాండ్లు..వెంటనే అమాయక గిరిజన రైతులను బేషరతు గా వదలాలి.ఇన్ని రోజులు జరిగిన పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అమాయక గిరిజనులకు ఇవ్వాలి అత్యుత్సాహం చూపించిన అధికార యంత్రాంగం మీద ఎస్సీ, ఎస్టీ కేసు లు నమోదు చేయాలిఈ చిచ్చు కు బాధ్యులు అయిన పార్టీ నేతలను గుర్తించి కఠిన చర్య తీసుకోవాలి అని జాదవ్ రమేష్ నాయక్ తెలియజేశారు.

హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడికి మాతృ వియోగం

* పరామర్శించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

హన్మకొండ నవంబర్ 25 (ప్రజా జ్యోతి): హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డికి మాతృ వియోగం జరిగింది. సోమవారం వెంకట్రాం నరసింహ రెడ్డి తల్లి సొదామిని అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను వెంకట్రాం రెడ్డి ద్వారా అడిగి తెలుసుకున్నారు...

రాయపర్తి పీ.ఎ.స్సి .ఎస్ చైర్మన్

* రామచంద్ర రెడ్డి నీ పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు.

రాయపర్తి, నవంబర్ 25, ప్రజా జ్యోతి. రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాక్స్ రాయపర్తి అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి సోమవారం హన్మకొండ లో వారి స్వగృహం లో గుండె పోటుతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి నరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్‌కు ఆహ్వానం

వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి): నవంబర్ 26 (నేడు) ఢిల్లీలో జరగనున్న 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానం అందిన క్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం నగరం నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మంగళవారం (నేడు) ఢిల్లీలో 16వ ఫైనాన్స్ కమిషన్ 10లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరీకి చెందిన నగరాల జాబితాలో నగరం నుండి మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితిగతులు, పురోగతిని మేయర్ వివరించడంతో పాటు నగరాభివృద్ధికి అవసరమైన నిధుల గురించి మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించనున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తవ్వకాలు

* గ్రావెల్ పర్మిషన్ రద్దు చేసిన తహసిల్దార్

వెంకటాపురం,నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం విఆర్ కే పురం గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామానికి సంబంధించిన ఇసుక ర్యాంపుకు రోడ్డు వేయడానికి తెచ్చిన గ్రావెల్ పర్మిషన్ ను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తోలకాలు జరుపుతుండడంతో తహసిల్దారు ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ మహేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, సిబ్బందితో కలిసి గ్రావెల్ తోలకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు.ర్యాంపు నిబంధనలు పాటించకుండా గ్రావెల్ తీస్తున్నందున గ్రావెల్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు మండల తహసిల్దార్ లక్ష్మీరాజయ్య సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. తదుపరి అనుమతులు వచ్చేవరకు గ్రావెల్ తోలకాలు జరపద్దని తెలిపారు.అనుమతులు పొందకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ర్యాంపు నిర్వాహకులకు తెలియజేశారు.

కరాటే విద్యార్థులను అభినందించిన గుండు చందన పూర్ణచందర్

వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి): గోవాలో ఇటీవల జరిగిన కరాటే జాతీయ టోర్నమెంట్లో నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. పరమేశ్వర కరాటే అకాడమీకి చెందిన తండ విన్సిత, తాటికొండ సంజయ్ సచిన్ అనే ఇద్దరు కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినందున సోమవారం 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ విద్యార్థులు ఇద్దరినీ శాలువాలతో సత్కరించి అభినందించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు మరియు సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలో పాఠశాల స్థాయి కరాటే విద్యార్థులు చాలామంది శిక్షణ పొందుతున్నారని వారిని వివిధ టోర్నమెంట్లలో పాల్గొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కరాటే శిక్షకులు ప్రోత్సహించాలని కోరారు. గోల్డ్ మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, వీరికి కరాటేలో శిక్షణను ఇచ్చిన కోచ్ లు కరాటే మాస్టర్ తూమల పరమేశ్వర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన
- ప్రజా సంఘాల సంయుక్త డిమాండ్

మరిపెడ,నవంబర్25(ప్రజాజ్యోతి) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రచావ్రతికవిధానాలనుప్రతిఘటించాలని ప్రజాసంఘాలు సంయుక్తంగా డిమాండ్ చేశారు.సోమవారం మరిపెడ తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనూ నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.కేంద్ర, ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారనీ పేర్కొన్నారు, మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ ల వల్ల ఉద్యోగ భద్రత,సామాజిక పద్ధతి, కార్మికులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దినదినం ట్రేడ్ యూనియన్ హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందనిఆరోపించారు. ప్రతి సంవత్సరం పంటల పెట్టుబడులు పెరుగుతున్న కూడా దానికి అనుకూలంగా ఎం ఎస్ పిపెంచాలేదన్నారు, దేశ కార్పొరేట్లకు లక్షల కోట్ల మాఫీ చేయడం దేశాన్ని ఆర్థిక సంక్షేమాల్లోకి నెత్తినట్లే అని తెలియజేశారు.ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరణ చేయకూడదని వారు డిమాండ్ చేశారు.భూసేక భూసేకరణ చట్టం 2013నూ పగడ్బందీగా అమలు చేయాలని కోరారు,ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని,గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి,రోజుకు 600 రూపాయలు వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ప్రజలను మేధావులను కలుపుకొని ఒక పెద్ద ఉద్యమాలు నిర్మిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు) యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య, సిఐటియు మండలసహాయ కార్యదర్శి నందిపాటి వెంకన్న, రైతు సంఘం నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, ఐద్వా నాయకురాలు దొంతు మమత,సోమన్న తదితరులు పాల్గొన్నారు.

బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలి

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించాలి
- ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి
- చిల్పూర్ ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :- చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ధర్మ కర్తల కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. రామణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని అన్నారు. నూతన కమిటీ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గొప్ప ఆలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.
దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు చిల్పూర్ గుట్ట దేవస్థానం అభివృద్ధి పట్ల , భక్తులకు అసౌకర్యాలు లేకుండా శాయశక్తుల బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవీ భాద్యతలు చేపట్టేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి , సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి

* మహిళల హక్కులు కల్పించడానికి సమిష్టిగా కృషి చేయాలి
* సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనిశెట్టి రజిత

వర్ధన్నపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి): మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,రచయిత్రి,సామజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కుటుంబం నుండి ఆడ,మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళల పై,ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు ప్రధాన సమస్య లని, మహిళల భద్రత మన అందరి భాద్యత అని అన్నారు.లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో,పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని,ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు.మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని,ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారని అన్నారు.మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు,వ్యవస్థలు సమిష్టి కృషి,సమనవ్యయం అవసరం అని అన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమం అని,మౌనాన్ని వీడి గళం ఎత్తి,ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు.సమాన హక్కులు, భాగస్వామ్యంతో స్త్రీ,పురుష సమానత్వం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా,వారి హక్కులను కాపాడేందుకు,హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25ను జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం -వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు.1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు,సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని,హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత, సువర్ణ,నీరజ,మాధవిలత,సర్వో దయ సిబ్బంది ఇందిర, ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్,అక్తర్, వాణి,నరేష్, చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు ఆడేపు సాగర్‌కు పరామర్శ

వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి): నగరానికి చెందిన వీడియో జర్నలిస్ట్ ఆడేపు సాగర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు సోమవారం జర్నలిస్టు సాగర్ ను పరామర్శించాడు. ఈ సందర్భంగా సాగర్ కుటుంబ సభ్యులకు భరోసా అందించారు. సాగర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి పరామర్శలో నాగరాజు వెంట జర్నలిస్టులు నయీం, వేణు, భరత్, దుర్గ ప్రసాద్,టీవీ9 మధు, తదితరులు ఉన్నారు.

ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

* రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

రాయపర్తి ,నవంబర్ 25, ప్రజా జ్యోతి. పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం,గన్నారం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ఐ.కె.పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అధితులుగా పాల్గొన్న బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నామని తెలిపారు, ధాన్యం కొనుగోలుల్లో మిల్లర్లు రైతులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోరాదని హితువు పలికారు,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాచార్ల ప్రభాకర్,భూక్యా సమ్మయ్య, రరెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి, కళ్యాణ్ గౌడ్,జలగం యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, అబ్బరబోయిన సారంగం,సిసి దే

జిల్లాకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ అధికారులు

*సమావేశమైన కలెక్టర్ డా. సత్య శారదా

వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి): జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా తెలిపారు. వివిధ పథకాల అధ్యయనంతో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజంను సందర్శించాలని కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన 8 మంది డి స్థాయి అధికారుల బృందంశిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్‌వారితో ముఖాముఖి మాట్లాడారు. వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు.

డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటన..

కాగా కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దూమ్పూర్, గ్రామాల్లో, మ్యూనిసిపాలిటీలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్ కుమారస్వామి తదితరులు హాజరయ్యారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతానికి, జిల్లాకు మంచి పేరు తేవాలి

భోజన నాణ్యతలో తేడా వస్తే కంట్రోల్ రూమ్ కు తెలపండి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ జెడ్పి పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం

పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థానిక శాసనసభ్యులు విద్యా వాలంటీర్లతో పాటు, ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. విద్యార్థులు టాయిలెట్స్ ను కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్య,భోజనం పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు, మంచి విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో సైతం విద్యార్థులకు బాగా భోదించాలని, అలాగే అన్ని అంశాలలో నూటికి నూరు శాతం విద్యార్థులను తీర్చి దిద్దాలని,మద్యాహ్న భోజనానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే డివిజన్ వారిగా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తున్నామని, సమస్యలను కంట్రోల్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు చెడు

అలవాటులకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ విద్యాపరంగా నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2 వ స్థానంలో ఉందని, పాఠశాల మరింత అభివృద్ధికి జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

త్వరలోనే నకిరేకల్ ఏరియా ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం...

అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఆసుపత్రి వారి ద్వారా స్థానిక ఆసుపత్రిలో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే నకరికల్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కండ్లకు సంబంధించి షుగర్, గ్లూకోమా వంటి అన్ని రకాల టెస్టులు చేయడం జరుగుతుందని, కిడ్నీ సమస్య వల్ల కూడా కంటిచూపు సమస్య వస్తుందని, అందువల్ల అందరూ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా విటమిన్- ఏ టాబ్లెట్లు అందించేందుకు పుష్పగిరి ఆసుపత్రి వారు ముందుకు రావాలని ఆమె కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పుష్పగిరి ఆసుపత్రి మంచి కార్యక్రమాలను చేపట్టడం సంతోషమని అన్నారు. ఇప్పటివరకు 25వేల కంటి ఆపరేషన్లు నిర్వహించారని, నకిరేకల్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ప్రతిరోజు 40 మందికి చొప్పున కంటి ఆపరేషన్లు చేసి ఇంటి దగ్గర

దిగబెడతారని, అందువల్ల అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిహెచ్ఎస్ మాత్య, పుష్పగిరి కంటి ఆసుపత్రి నుండి గోవిందా హరి, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ దాయం రాజిరెడ్డి 46వ వర్ధంతి వేడుకలు

తుంగతుర్తి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ దాయం రాజిరెడ్డి 46వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలో వెంపటి గ్రామంలో రాజిరెడ్డి చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి ఆయన విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఝాన్సీ రాజిరెడ్డి మాట్లాడుతూ... పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పేదల పక్షాన నిలబడి పోరాటం చేసిన యోధుడు కామ్రేడ్ రాజిరెడ్డి

అన్నారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాంతం పోరాడిన వ్యక్తి రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పేదలంతా బాంచన్ దొర కాల్ మొక్కుతా రోజుల నుంచి పేదలకు విముక్తి కల్పించి లక్షల ఎకరాల భూమిని పొరట యోధులతో కలిసి పంచిన ఘనమైన కామ్రేడ్ రాజిరెడ్డి చరిత్ర అన్నారు. అతని ఆశయాలు సాధించాలంటే నేటి యువత ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపా అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, రాజారాం, కొండ వెంకన్న,యనగందుల మల్లేష్ నేత, భాషా బోయిన వెంకన్న, ఐత రాజు అంజయ్య, రామస్వామి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా

తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి,నవంబర్ 25, (ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తన నియామకానికి కృషిచేసిన స్థానిక

ఎమ్మెల్యే మందుల సామేల్,జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి ఏదో ఒక రోజు మంచి అవకాశం వస్తుందని తెలుపుతూ మార్కెట్ అభివృద్ధికి తాను సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీతరపున వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ కాస్ట్రో, తుంగతుర్తి పట్టణ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు మిట్ట గడుపుల అనూక్, దాసరి శ్రీను,వంగాల దాసు, మిరియాల నాగయ్య, పోలెపాక అంజయ్య, మంగళపల్లి నాగరాజు, ఆనందరావు, మల్లెపాక చంటి, జలగం పరుశురాములు, కొమ్ము జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానంతో రోడ్డు మరమ్మత్తు పనులు...

నడిగూడెం, నవంబర్ 25 ,ప్రజా జ్యోతి:
మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు సమకూర్చుకొని శ్రమదానంతో రోడ్డు మరమ్మత్తు పనులను

చేపట్టారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామం నుండి మునగాల మండలం ఆకుపాముల వరకు ప్రధాన రహదారి గుంతల మయంగా ఉండి ప్రయాణాలకు ఇబ్బందిగా ఉండటంతో ప్రజలు వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సోమవారం సోమవారం రోడ్డు మరమత్ పనులను చేపట్టడంతో ప్రయాణికులకు ఇక్కట్లు తొలగటంతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన యువకులను గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసర లింగారెడ్డి

అడ్డగూడూర్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :
అడ్డగూడూరు మండలం డి రేపాక ప్రాథమిక పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి సోమవారం నాడు సందర్శించారు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని అన్నారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కొన్ని సూచనలు చేశారు వంట సరుకులను శుభ్రమైన పాత్రల్లో నిల్వ చేసుకోవాలని వంటగది మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారిని కోరారు. తెలంగాణా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు.

అనంతరం మండలం లోని చౌళ్ల రామారం ప్రాథమిక పాఠశాల అడ్డగూడూరు మరియు చౌళ్ల రామారం ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి నర్రా సబితతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ,యాదగిరి, ఉపాధ్యాయులు స్వప్న,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

98% సమగ్ర సర్వే పూర్తి కమీషనర్ మున్సిపాలిటీ కమిషనర్ రామంజుల రెడ్డి

భువనగిరి,నవంబర్ 25(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు భువనగిరి పురపాలక,సంఘ పరిధిలో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరిగిందని,ఇట్టి సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయిందని కమిషనర్ రామాంజుల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ,భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని మీ ఆవాస,ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబం ధించిన,

అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ,ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో,నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100% సర్వే నమోదు కొరకు అందరు కూడా సహకరించగలరని కోరారు. ఇందులో భాగంగా,సర్వే లో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలు సంబంధిత పురపాలక సంఘ కార్యాలయం,నందు ఏర్పాటు చేయబడిన మొబైల్ నెం. 9000617727, ద్వారా సర్వే పూర్తి కాని విషయం తెలియ జేసినచో,మీ ఇంటికి వచ్చి సర్వే,చేయడం జరుగుతుం దని మీడియా పత్రికా ముఖంగా తెలిపారు.

సమగ్ర సర్వే ఆన్లైన్ డేటా ఎంట్రీని తప్పు లేకుండా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా,ఉపాధి,కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని

ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ ను సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భువనగిరి ఎంపీడీఓకార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నా ఇంటిని మరొకరికి మార్చిన కార్యదర్శి పై చర్యలు తీసుకోండి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు జనగామ వాసి ఫిర్యాదు

సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 25, (ప్రజాజ్యోతి) : తన ఇంటిని తనకు తెలియకుండా నే ఇతరుల పేరు పై మార్చిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండలం

జనగామ గ్రామానికి చెందిన గజవెల్లి చంద్రయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇంటి నెంబర్ 3-93 గల ఇంటిని కాని స్థలాన్ని మా అమ్మ అన్నదమ్ముల నుంచి తాను కొనుగోలు చేసినట్టు తెలిపారు. అసెస్ నెంబర్ 334 ప్రకారం ఏంటిది తన పేరున మార్చారని తెలిపారు. గత 35 ఏళ్లుగా తాను ఆ ఇంటిలో నివసిస్తున్నానని, ప్రతి సంవత్సరం ఇంటి పన్నును చెల్లిస్తున్నానని తెలిపారు. తనకు తెలియకుండానే కొంతకాలం క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శి తన పేరున ఉన్న ఇంటిని వేరే వారి పేరున మార్చాలని ఆరోపించారు. తన ఇంటిని ఇతరులపై మార్చిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని నా ఇంటిని తిరిగి నా పేరున మార్చాలని కలెక్టర్ ను కోరారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,సంస్కార విద్య అవసరం : శ్రీనివాస్ చౌదరి

మిర్యాలగూడ, నవంబర్ 25,(ప్రజాజ్యోతి):
విద్యార్థి దశలో ప్రతి విద్యార్థికి వ్యక్తిత్వ వికాసం, సంస్కార విద్య అవసరమని విశ్వమానవతా

సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ చౌదరి అన్నారు. సోమవారం స్థానిక త్రిపురరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తరగతులు పెరుగుతున్న కొద్దీ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపర్చుకోవాలని,సంస్కారవంతమైన విద్యను నేర్చుకోవాలని సూచించారు. తాను ఆచరిస్తున్న విలవలు, సమాజం పట్ల బాధ్యతలు, సేవాభావన్ని అందరికి వివరించి అనుసరించాలని కోరారు. యోగ, ధ్యానం ఆచరించాలని ఆరోగ్యాన్నిమెరుగుపర్చుకోవాలని సూచించారు. కుటుంబం పట్ల దేశం పట్ల మంచి అభిప్రాయం కలిగివుండాలని భాధ్యతయుతమైన పౌరుడిగా తయారు కావాలని కోరారు. ఉన్నత విలువలు నేర్చుకొని గొప్ప పౌరులుగా పేరుపొందాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చల్ల రవి కుమార్,ఉపాధ్యాయులు వీరారెడ్డి,శీనయ్య,విష్ణు,వెంకట్, సైదా నాయక్,లక్ష్మి నర్సయ్య,పద్మ,పద్మావతి, ఏడు కొండల్,సరోజ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని పున: నిర్మించాలి

జై భీమ్ షెడ్యూల్ కులాల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి

గరిడేపల్లి,నవంబర్ 25(ప్రజా జ్యోతి):
బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పున నిర్మించాలని సోమవారం కలెక్టర్,ఆర్%డ%బి ఈఈ కి వినతి పత్రాన్ని అందించినట్లు జై

భీమ్ షెడ్యూల్ కులాల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలిపారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో 30 సంవత్సరాల క్రితం 1994 లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా నేషనల్ 167 కి దగ్గర లో ఉన్నదని విగ్రహాన్ని తీసి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో ఉంచడం జరిగింది. అలా ఆఫీస్ లో ఉంచి మూడు సంవత్సరాలు అవుతున్న పున:నిర్మించకపోవడం బాధాకరమన్నారు. నూతనంగా డబల్ రోడ్డు నిర్మిస్తున్న కల్మల్ చెరువు రోడ్డు డివైడర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని పున:నిర్మించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నకిరేకంటి రవి,బచ్చలకూరి నాగార్జున, ఆలంపల్లి శేఖర్, నందిపాటి రవీందర్,మచ్చ గురేష్,పిట్ట నాగరాజు,సీనియర్ జర్నలిస్ట్ బరిగెల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 30 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 17, జిల్లా పంచాయతీ శాఖ 2, జిల్లా ఎంప్లాయిమెంట్ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 డి ఇ ఇ హౌసింగ్,చేనేత వ్యవసాయ శాఖ, పోలీస్, జిల్లా కో-ఆపరేటివ్,ఇఇ వాటర్ వర్క్స్ , వైద్య ఆరోగ్యశాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎంజెఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి గా దేవపంగు బాబు మాదిగ నియామకం

మఠంపల్లి నవంబర్ 25 ప్రజా జ్యోతి
మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి గా మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దేవపంగు బాబును నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షులు మొగులూరి వెంకయ్య మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ ఆదేశాల మేరకు కమిటీ విస్తరణ లో భాగంగా ఈనియామకం జరిగినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. తన నియామకంనకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగకు,జిల్లా అధ్యక్షులు వెంకయ్య మాదిగకు,నియోజకవర్గ అధ్యక్షులు రవీందర్ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు.

అడ్వొకేట్ ఖాసీంపై దాడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం: నిజామాబాద్ నగరానికి చెందిన అడ్వొకేట్ ఖాసీంపై ఆయన కార్యాలయంలోనే ఇద్దరు దాడి చేశారు. ఖాసీం ఆఫీస్ పక్కన ఉన్న స్థలం కొనుగోలు తరువాత వివాదం చెలరేగింది. పక్కింటి వారు పాత గోడను కూలగొట్టి కొత్త గోడ కట్టేందుకు ఖాసీంను సంప్రదించగా ఆయన ముందు అంగీకరించినా ఆ తరువాత దాటవేస్తూ వచ్చాడు. ఈ విషయంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న వాగ్వాదం దాడికి దారి తీయగా, ఆయనపై పలువురు దాడి చేశారు. లాయర్లు సోమవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రెండో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

జిల్లా ఎస్పీ	8712686100
సీసీ ఎస్పీ	8712686099
అడిషనల్ ఎస్పీ	8712686101
సిసి అడిషనల్ ఎస్పీ	8712686098
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్	8712686102
డీఎస్పీ కామారెడ్డి	8712686103
డీఎస్పీ ఎల్లారెడ్డి	8712686104
డి.ఎస్.పి బాన్సువాడ	8712686105
డి ఎస్పీ వర్టికల్	8712686106
డిఎస్పి ఏఆర్	8712686107
ఎస్ బి సి ఐ 1	8712686108
ఎస్పి సీఐ 2	8712686109
ఎస్పి ఎస్ఐ	8712686110
రిజర్వ్ ఇన్స్పెక్టర్	8712686111
సిఐ సి సి ఏస్	8712686112
ఎమ్‌టివో	8712686115
పోలీస్ కంట్రోల్ రూమ్	8712686133
ఎస్పి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్	8712686135
సీఐ కామారెడ్డిటౌన్	8712686145
కామారెడ్డి ఎస్సై వన్	8712686146
కామారెడ్డి ఎస్ఐ 2	8712686147
కామారెడ్డి రూరల్ సీఐ	8712686148
ఎస్సైచ్‌ఓ దేవన్ పల్లి	8712686149
ఎస్సైచ్‌ఓ దేవన్ పల్లి	8712686150
ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి	8712686151
ఎస్ హెచ్‌ఓ రామారెడ్డి	8712686152
బిక్నూర్ సర్కిల్ సిఐ	8712686153
ఎస్ హెచ్ ఓ బిక్కనూర్	8712686154
ఎస్సై టూ బిక్కనూర్	8712686155
ఎస్ హెచ్ ఓ దోమకొండ	8712686156
ఎస్ హెచ్ ఓ బిబిపేట	8712686157
ఎస్ హెచ్ ఓ రాజంపేట	8712686158
సీఐ ఎల్లారెడి	8712686159
ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి	8712686160
ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట	8712686161
ఎస్ హెచ్ ఓ లింగంపేట	8712686162
సీఐ సదాశివనగర్	8712686163
ఎస్ హెచ్ ఓ సదాశివనగర్	8712686164
ఎస్ హెచ్ ఓ గాంధారి	8712686165
ఎస్ హెచ్ ఓ తాడువాయి	8712686166
సీఐ బాన్సువాడ టౌన్	8712686167
ఎస్సై బాన్సువాడ వన్	8712686168
ఎస్సైబాన్సువాడ టు	8712686169
సీఐ బాన్సువాడ రూరల్	8712686170
ఎస్ హెచ్ ఓ పిట్లం	8712686171
ఎస్ హెచ్ ఓ నిజం సాగర్	8712686172
ఎస్ హెచ్ ఓ బీర్ కూర్	8712686173
ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్	8712686174
బిచ్కుంద సిఐ	8712686175
ఎస్ హెచ్ ఓ బిచ్కుంద	8712686176
ఏస్ ఎచ్ వో మద్నూర్	8712686177
ఎస్ హెచ్ ఓ జుక్కల్	8712686178
ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్	8712686179
షీ టీం కామారెడ్డి	8712686094

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

నవంబరు 26 రాజ్యాంగం స్వీకరణ దినోత్సవం..!

* అణగారిన వర్గాల అండదండ రాజ్యాంగం..!
* గుమ్మడి లక్ష్మీనారాయణ ఆదివాసి రచయితల వేదిక

రామారెడ్డి నవంబర్ 25 (ప్రజాజ్యోతి): ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం గా కూడా జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్ లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారు.

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈ ఏడాది నవంబరు 26 నాటికి 75 వసంతాల సందర్భంలో రాజ్యాంగ ఉత్సవాలను నిర్వహించుకోబోతున్నాం. రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథాన్ని ఈ దేశంలోని అణగారిన జాతుల వారికి ప్రసాదించిన గొప్ప సామాజిక పరివర్తకుడు అంబేద్కర్. కుల వ్యవస్థ నిర్మూలన, హింసలేని, దోపిడీలేని శాంతియుత, సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి దారి చూపిన అంబేద్కర్ ధార్మికుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనం రద్దు చేసినంత మాత్రాన దళితులే తమ వర్గంగా భావించనక్కర్లేదు. భారతీయులందరికీ గర్వకారణమే. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేకూర్చబడింది . అలాగే రాజ్యాంగంలో గిరిజనులకు 5,6 షెడ్యూళ్ల ద్వారా ప్రత్యేక స్థానం కల్పించినందుకు ఆదిమ తెగల ప్రజలు రుణపడి ఉన్నారు. ఇలా భారత జాతినే కాదు ప్రపంచ శాంతి సౌభాగ్యాలను కోరుకున్న అందరివాడుగా ముద్రపడిన డా. భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ దళితుడిగా అనుభవించిన కష్టాలు మరెవరికి రాకూడదని అంటరానితనం పేరిట జరుగుతున్న వివక్షను తొలగించడానికి ఇరవయ్యేళ్లకే కులాల సమస్యను గ్రంథస్థం చేసిన మహామేధావి బాబాసాహెబ్ అంబేద్కర్. మేధో సంపత్తికి , అపార దేశభక్తికి మన భారత రాజ్యాంగమే నిదర్శనం.

1990లో అంబేద్కర్ కు అత్యున్నత భారతరత్న...!

ప్రకటించినప్పుడు అగ్రకుల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ళు గడుస్తున్నా అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం దళిత, ఆదివాసీ గిరిజనుల వెనుకబాటుతనానికి గల కారణాలను ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్రాల్లోని పాలకులు చిత్తశుద్ధితో అధ్యయనం చేసిన దాఖలాలు లేవు. రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఆదివాసీ గిరిజనులకు చోటు కల్పించిన ప్రత్యేక హక్కులు, చట్టాలు రిజర్వేషన్లు గమనిస్తే అంబేద్కరును గిరిజనుల తొలి ఆత్మ బంధువుగా పరిగణించవచ్చు. ఈ దేశంలో మూలజాతులను క్రూరంగా అణచివేశారు. ఇక్కడ స్థిరపడిన ఆర్యుల కంటే ముందు మన దేశంలో వర్ణవ్యవస్థ, కుల వ్యవస్థలు లేవు. ఇవి ఏర్పడిన తర్వాత పరిణామాలు మారాయి. దేశ జనాభాలో 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు చట్టసభల్లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న ముందుచూపుతో రిజర్వేషన్లు, రాజ్యాధికారం అనే సంకల్పాన్ని ప్రకటించారు అంబేద్కర్. 1946లో ప్రణాళికల్ని రాజ్యాంగ నిర్మాణానికి అడుగు పెట్టినప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఆకళింపు చేసుకొని బాహ్య సమాజానికి సుదూరంలో వున్న ఆటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ తెగల అభివృద్ధి గురించి ఆలోచన చేశారు.

1950 జనవరి 26 నుండి అమల్లోకి...!

వచ్చిన రాజ్యాంగంలో 744 తెగల ఆదిమ గిరిజన జీవితాలను మెరుగుపరిచేందుకు 5 , 6 షెడ్యూళ్లను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగింది. రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, కేరళ , బీహార్ , కర్ణాటక రాష్ట్రాలు ఉండగా ఆరవ షెడ్యూల్ లో జార్ఖండ్, మణిపూర్, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర, మిజోరాం, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన మొత్తం 744 తెగల ఆదివాసీలు సుమారు 10.4 కోట్ల మంది (దేశ జనాభాలో 8.6 శాతం) ఉన్నారు. 5వ షెడ్యూల్ భూభాగంలోని గిరిజనులకు ప్రత్యేకమైన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు కల్పించగా ప్రత్యేకంగా 6వ షెడ్యూల్ భూభాగంలోని ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయం పరిపాలనాధికారాలు కట్టబెట్టారు. రాజ్యాంగంలో లిఖించ బడ్డ 12 షెడ్యూళ్లలో అంబేడ్కర్ ప్రత్యేకించి రెండు షెడ్యూళ్లు (5,6) గిరిజనులకు కేటాయించడం గొప్ప విషయం. గిరిజనులకు అది ఒక వరం. కాని దేశానికి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 ఏళ్లు గడిచినా రాజ్యాంగంలో చూచించబడ్డ ఆదివాసీ హక్కులు, రిజర్వేషన్లు, వారికి తగిన రక్షణ కల్పించిన జాడ కన్పించట్లేదు. దున్నేవాడికే భూమి చెందాలనే ఆర్థికవాద సిద్ధాంతం ననుసరించి భూమితోపాటు ప్రకృతి వనరులు, ఆర్థిక సంస్థల్ని జాతీయ చేయాలన్నారు అంబేద్కర్. కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేమని అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలను తుడిచివేయాలని కోరుకున్నారు.

దేశంలో నిరాదరణకు..!

గురైన కుల,మత, ప్రాంత, జాతి తదితర వివిధ అస్థిత్వాల వాస్తవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళికల్ని రూపొందించాల్సిన ప్రభుత్వాలు వనరులను దోచుకునేందుకు ఆదివాసీ ప్రాంతాలను బహుళజాతి కంపెనీల అనుకూల అభివృద్ధి పంథాను అనుసరిస్తున్నాయి. నేడు అస్థిత్వ పోరాటంలో ఎదురీదుతున్న ఆదివాసీలు, వీరి రిజర్వేషన్లలో అసమతుల్యత వల్ల దిక్కుతోచని స్థితిలో పరాధీనతకు, నిరాదరణకు గురవుతున్నారు. దీనికి కారణం రాజకీయ లబ్ది కోసం వివిధ పాలక వర్గాలు కొన్నేళ్లుగా అవలంభిస్తున్న అసంబద్ధ విధానాలే అంబేద్కర్ ఆశయ సిద్ధిని ఆటంకపరుస్తున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఇప్పుడున్న ప్రభుత్వాలు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పాలనను సవ్యంగా కొనసాగిస్తే అణగారిన వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు చేరుతాయి.

న్యాయవాదిపై దాడి ఖండించిన బార్ అసోసియేషన్

దుండగుల అరెస్టుకు డిమాండ్ బారీ బైక్ ర్యాలీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ హాల్ లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్ ప్రాంతంలో ఉన్న న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి,ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలో ఉన్న సమయంలో అర్షద్ ఖాన్,ముజఫర్ ఖాన్, ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం వారి గుండాగిరిచేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.ఖాన్లపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాసీమ్ కార్యాలయం స్థలాన్ని అమ్మాలని దుర్మార్గపు చర్యకు దిగడం సహించారానిదని ఆయన అన్నారు. నేరపూరిత కుట్రచేసి, ఒక ప్రణాళిక ప్రకారం హిసించడం ఖాన్ బ్రదర్స్ క్రూరత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీఇజం అకృత్యాలు అరాచకాలు నిజామాబాద్ నగరంలో పెరిగిపోయారని వాట తక్షణమే అరికట్టాలని పోలీసులు పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని నగరంలో శాంతిభద్రతలు కాపాడాలని రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని జగన్ డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం తయారు చేస్తున్నదని తెలిపారు. భూమిని అమ్మడం,అమ్మకపోవడం భూయాజమని ఇష్టమని ,అమ్మలేదని భౌతిక దాడులు చేయడం అన్యాయమని అన్నారు. ఖాన్ బ్రదర్స్ క్రూరత్వంపై సమగ్ర నేరవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్ తదితరులుమాట్లాడుతూ ఖాసీమ్ కు అండగా న్యాయవాద సమాజం అండగా నిలబడుతుందని తెలిపారు. ఖాసీమ్ తమ్ముడు, న్యాయవాది మహమ్మద్ షాదుల్లా ,ఖాసీమ్ కుమారుడు, న్యాయవాది మహమ్మద్ ఖాలీద్ ,ఖాన్ బ్రదర్స్ హింసించిన తీరును వివరించారు.

ఎ. సి.పి కి వినతిపత్రం....

సమావేశం అనంతరం వందల సంఖ్యలో న్యాయవాదులు జిల్లాకోర్టు ఆవరణ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. తిలక్ గార్డెన్, గాంధీ చౌక్, అహ్మది బజార్ మీదుగా ఖిల్లా రహదారి పక్కన గల న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయం చేరుకుని కార్యాలయంను పరిశీలించారు. తిరిగి ర్యాలీ గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుండి ప్రగతి ఆసుపత్రికి చేరుకుని వైద్య చికిత్స పొందుతున్న ఖాసీమ్ ను పరామర్శించారు. అక్కడి నుండి నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి కార్యాలయంలో ఆయన నను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడిన ఖాన్ బ్రదర్స్ ను వెంటనే అరెస్ట్ చేయాలని,నేర విచారణను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయాలని కోరారు.కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పాల్,కోశాధికారి దీపక్,న్యాయవాదులు అపూర్వ, గంగోనే కవిత,మానిక్ రాజు,కృష్ణనంద్, ఆశ నారాయణ, పడిగెల వెంకటేశ్వర్ మాజీ పిపి మధుసుధన్ రావు, హరిప్రసాద్, వి.భాస్కర్, శ్యామ్ బాబు అయ్యూబ్ సదుల్ల ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2న ధర్నాకు తరలిరావాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కారంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 2న కలెక్టరేట్ వద్ద నిర్వహించతలపెట్టిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ధర్నా వ్యవసాయకూలీలు తరలి రావాలని ఏఐకేపీఎంఎస్ నాయకులు ఆర్ రమేశ్, బి బాబన్న పిలుపునిచ్చారు. మండలంలోని రావుట్ల, తూంపల్లిలో సోమవారం ధర్నాకు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయకూలీల సమస్యల పరిష్కారానికి ఏఐకేపీఎంఎస్ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, ఈ నేపథ్యంలో సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో రావుట్ల, తూంపల్లి గ్రామాల్లో రెండు బృందాలుగా ఏర్పడి ఐదు రోజులుగా ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి కరువైన వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ కార్మికులు ఏఐపీకేఎంఎస్ చేపడుతున్న ఆందోళనల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, డివిజన్, మండల నాయకులు ఆర్ దామోదర్, బి కిశోర్, జి సాయారెడ్డి, ఈ రమేశ్, ఎం లింబాద్రి, బి బాలకిషన్, ఎస్ కిశోర్, కే ఆశిష్, జె బాల్ రెడ్డి, జె ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి, రైల్వే సంస్థకు, కేంద్ర ప్రభుత్వం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి

సిపిఎం రాష్ట్ర నాయకుల డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: సోమవారం రోజున సిపిఎం పార్టీ రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా బోధించటానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు నిధులను కేటాయించాలని జిల్లా వ్యవసాయ అభివృద్ధిలో ముందుకు పోవాలంటే రైల్వే రంగానికి ఆర్మూర్ నుంచి అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయటానికి బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాటు కొరకు నిజాంబాద్ నుండి హైదరాబాద్ డబల్ గేజ్ లైన్ నిర్మాణానికి తగిన నీ నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేటాయించాలని అప్పుడే ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన వారవుతారని ఆయన తెలిపారు. గత ఎన్నికల కన్నా ముందు నిజాంబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న పసుపు బోర్డును ఐదు సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేయకపోగా ఎన్నికల కన్నా ముందు ప్రధానమంత్రి తో మరొకసారి ప్రకటన చేయించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన ఈ కాలంలో కూడా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేక సందర్భాల్లో గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని అందువల్ల ప్రభు త్వం ఇచ్చిన హామీ మేరకు పాటుకు వెంటనే చర్యలు తీసుకొని కేటాయించాలని డిమాండ్ చేశారు. జక్రాన్ పల్లి ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న విమానాశ్రయానికి భూమి కేటాయింపు జరిగినప్పటికీ నిధులను కేటాయించకుండా నిర్లక్ష్యం చేయటం సరైనది కాదని వెంటనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు క్లాసుల్లో పార్టీ జిల్లా నాయకులు సురేష్, విగ్నేష్, సుజాత, నన్నే షాప్, గంగాధర్, సాయిలు, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులతోపాటు పాల్గొన్నారు. అనంతరం పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీ ప్రజా సంఘాల్లో పనిచేయటానికి అడ్వకేట్ మంజిత్ సింగ్ సిపిఎం పార్టీలో చేరటం జరిగింది. ఆయనకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ చట్టం జరిగింది.

ప్రజావాణికి 95 ఫిర్యాదులు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, నవంబర్ 25 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మేరా యువభారత్ మరియు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం నుండి సుభాష్ నగర్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో వివిధ కళాశాలలకు చెందిన 14 బృందాలు పాల్గొన్నాయి.

10 రౌండ్లలో రాజ్యాంగము సైన్స్ టెక్నాలజీ జనరల్ నాలెడ్జ్ ఇతర రంగాలకు సంబంధించిన ప్రశ్నలకు యువతి యువకులు పోటాపోటీగా సమాధానాలు చెప్పి ఉత్సాహపూరిత వాతావరణంలో పోటీలు పూర్తయ్యాయి.ఈ పోటీలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసానికి ఈ క్విజ్ పోటీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇంకా ఏదో తెలుసుకోవాలనే ఆసక్తిని విద్యార్థుల్లో పెంచుతుందని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నెహ్రూ యువ కేంద్ర బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డివిజన్ స్థాయిలో కూడా మరిన్ని పోటీలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థులు అందరినీ భాగస్వామ్యం చేయాలని వారు సూచించారు.విశిష్ట అతిథిగా హాజరైన ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఇచ్చిందని హక్కులను వాడుకుంటున్న మనం విధులను కూడా నిర్వర్తించాలని అందుకోసము ఈ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సంకల్పం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పోటీల నిర్వాహకురాలు ,జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ క్విజ్ పోటీల ముఖ్య ఉద్దేశము రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం కోసమేనని తెలిపారు.

ఈ పోటీలలో కాకతీయ మహిళా జూనియర్ కళాశాల యువతి యువకుల బృందం ప్రథమ స్థానంలో మరియు ఎస్. ఆర్ కళాశాల యువతీ యువకుల బృందము ద్వితీయ స్థానంలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు మరియు మేరా యువభారత్ అందించిన నూతన సంవత్సర డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో పలు జూనియర్ కళాశాల సిబ్బంది మరియు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే పేరిట సంక్షేమ పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: సర్వే పేరిట సంక్షేమ పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ లో ప్రశాంత్ రెడ్డి ఇంట్లో అధికారులు సోమవారం కుల గణన సర్వే నిర్వహించారు. కాగా.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను అధికారులకు వినిపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఎలా సర్వే చేపడుతున్నారని సర్వేకు వచ్చిన అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. సర్వే తో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయినా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారం అందచేత

* ఫార్మర్ ఫ్రాస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రిధర్ గౌడ్

చిన్నకోడూర్,నవంబర్25 (ప్రజాజ్యోతి): మండల పరిధి రాముని పట్ల గ్రామంలోని గోవిందరం శ్రీనివాస్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం పట్ల బాధాకరమైన టువంటి విషయం. ఈ సందర్భంగా ఫార్మర్ ఫ్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రిధర్ గౌడ్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి 15000 రూపాయలు అర్థక్వింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ కుమార్, వేణు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 26 నుంచి రాజ్యాంగ విలువల ప్రచారోద్యమం

చిన్నకోడూర్,నవంబర్ 25(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగం పై ప్రజలలో ప్రస్తుతం అయిన అవగాహనను పెంపొందించడమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ అన్నారు.ఈనెల 26 నుంచి జనవరి 26 వరకు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో విలువల పరిరక్షణ పచారోద్యమాన్ని చేపట్టడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే సదస్సులు. సమావేశాలు. పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ. సమానత్వం తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మ్యాకల కనకయ్య ముదిరాజ్

మర్కూక్ నవంబర్ 25(ప్రజాజ్యోతి)సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు నరిగే కరుణాకర్ నరిగే కనకయ్య నరిగే మల్లేశం మహేష్ వున్నారు.

పశుగణనకు ప్రజలు సహకరించాలి

జగదేవపూర్,25(ప్రజాజ్యోతి) మండల వ్యాప్తంగా కొనసాగుతున్న పశుగణన కార్యక్రమానికి ప్రజలు సమాచారం అందించి సహకరించాలని మండల పశువైద్యాధికారిణి శ్వేత కోరారు. మండల కేంద్రంతో పాటు లింగారెడ్డిపల్లి లో జగదేవ్పూర్ ప్రాథమిక పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశు గణనను చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా జరుగుతున్న 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి రైతు తమ పాడి పశువుల పోగులు (ట్యాగ్) నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారాన్ని తెలిపి, పశుగణ రంగ పథకాల రూప కల్పనకు బాటలు వేయాలన్నారు. సర్వేలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాల మిత్రలు కనక స్వామి, యాదగిరి ఉన్నారు.

బడం పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

* పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభ

జహీరాబాద్, నవంబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్) మాలల సింహ గర్జన సభ ను డిసెంబర్ 1న పరేడ్ (జింఖానా) గ్రౌండ్ లో లక్షలాది మందితో నిర్వహిస్తున్నామని దీనిని మాల సమాజమంతా గమనించాలని కొంతమంది మ మాలల అంతా క్రమశిక్షణ గల సైనికుల్లా డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ కు చేరుకోవాలని రెచ్చగొట్టాలని ఎవరైనా చూసిన సంయమనం పాటించాలని మాల సోదరులకు విజ్ఞప్తి చేశారు. మాలల స్థితి గతులు పాలక, ప్రతిపక్షాలతో పాటు పౌర సమాజానికి తెలియజేయటానికి సింహ గర్జన సభ ను ఏర్పాటు చేశామని ఇది ఎవరికీ వ్యతిరేకం కాదని సంగారెడ్డి జిల్లా మాల మహానాడు నాయకులు శ్రీనివాస్ తెలియజేశాడు. బడం పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల సైనికులు నాగేందర్ నర్సింలు గోపాల్ రమేష్ కోటేశ్వర్ శంకర్ మొగులయ్య రాకేష్ ఎల్లప్ప యాదయ్య ప్రేమ్ రాజ్ కోహిర్ ప్రేమ్ రాజ్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

చేర్యాల ప్రజాజ్యోతి: మానవ సమాజ మనుగడలో ప్రజల గౌరవ ప్రతిష్టలను కాపాడేది చేనేత వస్త్ర పరిశ్రమ అని దీన్ని గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాలను మనుగడ లేకుండా కార్పొరేటీ కరణ పేరుతో మొత్తం చేనేత వస్త్ర పరిశ్రమను బ్రష్టు పట్టించిందన్నారు.నేడు నేతన్నలు పని లేక ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో దుర్భర జీవితాలను గడుపుతూ ఆకలి చావులకు బలి అవుతూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తెలంగాణలో దాపురించిందని దీన్ని ఎదిరించడం కోసం చేనేత కార్మికులంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల స్థితిగతులను వారు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేయడం కోసం సోమవారం చేర్యాల చేనేత సహకార సంఘం కార్మికులను కలిసి చేనేత సహకార సంఘంలో పనిచేస్తున్న నేత కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వనం శాంతి కుమార్ మాట్లాడుతూ నేడు అభివృద్ధి చెందాల్సిన చేనేత పరిశ్రమను కావాలని పని కట్టుకొని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనేక పథకాలను నిర్వీర్యం చేస్తూ చేనేత పరిశ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర పన్నుతున్నదని ఇందులో భాగంగా నేడు చేనేత కార్మిక సహకార సంఘాలు పూర్తిగా దివాలా అయిపోయాయని మగ్గాల పై వస్త్రాలను నేస్తున్న చేనేత కార్మికులకు నూలు అందించే విషయంలో జాప్యం జరుగుతుందని పొద్దంతా పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని గత అనేక సంవత్సరాల క్రితం నుండి ఉన్న కూలి ఏమాత్రం పెంచక పోవడంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలని, అతి తక్కువ కూలి రేటుకు 36 చొప్పున ఇవ్వడంతో తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని చేతినిండా పని దొరకకపోవడం కూలి గిట్టుబాటు కాకపోవడం వల్ల ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల ఈ నేత పనికి నేటి యువ తరం దూరంగా ఉండడం వల్ల ప్రభుత్వాల ప్రోత్సాహకం ఏమాత్రం అందకపోవడం వల్ల చేనేత పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉన్నాదని సాంప్రదాయంగా వస్తున్న చేనేత పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత చేనేత సహకార సంఘాలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమను దివాలా తీయించాలనే సంకల్పంతో ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా చేనేత వస్త్రాలపై,నులుపై జిఎస్టిని విధించడం నేత కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించకపోవడం గత ప్రభుత్వాలు తెచ్చిన ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేయడం జరుగుతుందని వెంటనే చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని ప్రతి చేనేత కార్మికునికి ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలని, త్రిప్ట్ పండు పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు, రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని, ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని, చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమస్యల పరిష్కారానికి చేనేత కార్మికులు ఏకమై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బడుగు శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి ముష్యం నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, పాము బాల నర్సయ్య , వెంకటేశం, చక్రపాణి, రామచంద్రం, యాదగిరి, గంధాల బాలు, నర్సింలు పాల్గొన్నారు .

డిసెంబర్ 15 ఆమరణ నిరాహార దీక్ష చేస్తా



* ఆధారాలున్న చర్యలు తీసుకోవడం లేదు
* అక్రమాలను పెంచి పోషిస్తున్నా ఉన్నతాధికారులు
* సిద్దిపేట మున్సిపల్ గేటు ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
* ఆర్టిఐ కార్యకర్త షాదుల్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: సిద్దిపేట మున్సిపాలిటీ లో పని చేస్తున్న అధికారి అక్రమంగా పదోన్నతి పొందిన ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తన వద్ద ఉన్న ఆధారాలు అధికారులకు అందించిన చీమ కుట్టినట్టు కూడ లేదని ఆర్టీ ఐ కార్యకర్త షాదుల్ విమర్శించారు. సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.అక్రమంగా పదోన్నతి పొందిన అధికారిని వెనుకేసుకొస్తున్న జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల చర్యలకు నీరసనగ డిసెంబర్ 15 సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమంగా పదోన్నతి పొంది ప్రజల సొమ్మును జీతం గా తీసుకుంటున్నా ఉన్నంతధికారులు చూసి చూడకుండా ఉండడం సిగ్గు చేటు అన్నారు. ఆ అధికారి అక్రమంగ పదోన్నతి పొందినట్టు తన దగ్గర ప్రతి ఒక్క ఆధారం ఉందని వాటిని జిల్లా కలెక్టర్ కె కాకుండా హైదరాబాద్ లోని హెడ్ ఆఫీస్లో అందించానని తెలిపారు. అధికారిపై చర్యలు తీసుకోవడానికి తాత్సరం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అతని పై చర్యలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న జీతం రికవరీ చేసేదాకా అలాగే అక్రమంగా పదోన్నతి పొందినందుకు ఆయనపై, ఆయనకు సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేసేవరకు పోరాడుతానన్నారు.

పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలన

* శివార్ వెంకటాపూర్ గ్రామంలో కంపు కొడుతున్న డ్రైనేజీ
* అవస్థలు పడుతున్న కాలనీవాసులు

మర్కూక్ నవంబర్ 25(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవి కాలం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకొనసాగిస్తుంది.పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలనతో గ్రామాల్లో మురికి కాలువలు డ్రైనేజీ శుభ్రపరచక కంపు కొడుతున్నాయి. అనటానికిమర్కూక్ మండలంలోని శివార్ వేంకటాపూర్ గ్రామంలో మురికి కాలువల డ్రైనేజీ పరిస్థితి అధ్వానంగా తయారయింది. మురికి డ్రైనేజీ కాలువలు శుభ్రపరచక అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికితో కాలనీ వాసులంతా అవస్థలు ఎదుర్కొంటున్నామని శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువల శుభ్రత పట్ల గ్రామ కార్యదర్శి కి గ్రామ ప్రత్యేక అధికారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని ఆ గ్రామ ప్రజల్లో ఆవేద వ్యక్తం అవుతుంది ప్రత్యేక అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని గ్రామ శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికి కాలువల పట్ల సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజలు అనారోగ్యనికి గురి కాకుండా చూడాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జహీరాబాద్, నవంబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 1998, 1999, సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురంలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ కలిసి పాత గుర్తింపులు చేసుకున్నారు. తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... 25 సంవత్సరాలు పూర్తి అయిన మేము మిమ్మల్ని పూర్తిస్థాయిలో మర్చిపోయిన సరే మీ రు 25 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో సంతోష కరం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాంప్రదాయాలు గతంలో చదువు కున్న విద్యార్థుల దగ్గర్ మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు చదువుకున్న పిల్లలకు ఇవన్నీ ఎలాంటి సంప్రదాయాలు లేవు అని పేర్కొన్నారు. అదే విధంగా 25 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న న్యాయ వాది ఓం ప్రకాష్ మాట్లాడుతూ... 25 సంవత్సరాల తర్వాత పదో తరగతిలో చదువుకున్న విద్యార్థులందరూ కలుసు కోవడం చాలా ఆనందంగా కనిపిస్తుంది అదే పేర్కొన్నారు. నిరంతరం కార్యక్రమం అన్న దానం మరియు ఆట పాటలు, డాన్సింగ్లతో విద్యార్థులందరూ సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చక చక నిమ్జ్ రోడ్డు పనులు విద్యుత్ వెలుగులతో రోడ్డు జిగేల్

జహీరాబాద్, నవంబర్ 25(ప్రజాజ్యోతిన్యూస్) ఝరాసంగం నిమ్జ్ పరిశ్రమల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు విద్యుత్ దీపాలతో మెరిసిపోతుంది. జహీరాబాద్ ప్రాంతంలోని జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాంతానికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం రెండు వైపులా రోడ్డు పనులు తుది దశకు చేరు కున్నాయి. జహీరాబాద్ మండలం హుగ్గేల్లి నుంచి ఝరాసంగం మండలం బర్దిపూర్ శివారు వరకు రూ.100 కోట్ల తో 9 కిలోమీటరులు వంద అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తున్నారు. ఇప్పటికే రోడ్డు మధ్యలో డివైడర్ పనులు పూర్తి చేశారు. రోడ్డు మార్గంలో అక్కడక్కడ 13 చోట్ల వంతెన నిర్మించారు. హుగ్గేల్లి క్రాస్ రోడ్ నుంచి కృష్ణాపూర్, మాచునూర్, బర్దిపూర్ వరకు నిర్మించిన రోడ్డు మధ్యలో సుమారుగా 400 స్ట్రీట్ స్తంభాలను ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు. ట్రయల్ రన్ కోసం రాత్రి ఆన్ చేశారు. దీంతో రోడ్డు మార్గం విద్యుత్ కాంతులతో జిగేల్ మంటుంది. హుగ్గేల్లి నుంచి బర్దిపూర్ వరకు రైతులు వెళ్లే మార్గాలు నిర్మించలేదు. రైతులు వెళ్లే రోడ్డు మార్గాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని బర్దిపూర్, మాచునూర్, కృష్ణాపూర్ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోడ్డు నిర్మాణం కోసం రైతుల నుంచి 65 ఎకరాల భూమిని సేకరించారు. రోడ్డులో భూములు కోల్పోయిన ఒక్కొక్క రైతుకు ఇంటి నిర్మాణం కోసం స్థలం, ఉద్యోగ హామీ పత్రాన్ని ఇప్పటివరకు ఇవ్వలేదని తక్షణమే వాటిని ఇవ్వాలని రైతులు ప్రభుత్వానికి కోరారు. ఇప్పటికే నిర్మాణమైన రోడ్డుపై పొట్టి పల్లి, ఎల్గోయి, బర్దిపూర్, చిలేపల్లి, చిలేపల్లి తండా తదితర ప్రాంతాల ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

అధికారం ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై పోరాడుతా

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్: అధికారం ఉన్న లేకున్నా నిత్యం ప్రజా సమస్యలకై పోరాడుతానని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంజీవన్ రావుపేట్ గ్రామానికి చెందిన సాబా బేగం ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23,500 రూపాయలు మరియు సిర్గాపూర్ మండలం బొక్కస్ గామ గ్రామని చెందిన లక్ష్మణ్ 25,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి , అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిందని అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత మొదలైందని అన్నారు. ప్రజలందరూ కేసిఆర్ ప్రభుత్వం పరిపాలన గుర్తు చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్, అజా మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పటేల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

* లేనియెడల చర్యలు తప్పవు
* నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి

నారాయణఖేడ్: పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని లేనియెడల అధికారుల పైన చర్యలు తప్పవని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నగల్ గిద్ద మండల పరిధిలోని సక్రు నాయక్ తండ లో గల ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేసారు.అనంతరం పాటశాల లోని క్లాస్ రూమ్ లు మరియు పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉన్నాయా లేవ అని చూశారు మరియు పాఠశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు త్రాగు నీటి సమస్య ఉందా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ముందు మరియు మరియు చుట్టూ పక్కల పరిసరాలలో పరిశుభ్రంగా లేదని మరియు పాఠశాల పక్కనే పశువుల పేడ ను అక్కడనే వేయడం ఎమ్మెల్యే చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు, పేద విద్యార్థులకు ఇబ్బందిగా లేకుండా తాండ పంచాయతీ కార్యదర్శి ఫోన్ కాల్ చేసి వీలైనంత త్వరగా పాఠశాల పరిధిలో శుభ్రంగా చేయాలని బాత్రూం లకు కావలసిన మరమ్మత్తులను చేయించాలని ఆదేశించారు.అలాగే పాఠశాలలో వంట చేసే వారికి కూడా వంటశాలను శుభ్రంగా ఉంచాలి అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం ఉపాధ్యాయులకు మరియు పంచాయతీ కార్యదర్శి తండ లోని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు గ్రామ ప్రజలకు పిలిపించి పాఠశాల ఆవరణలో బట్టలను ఉతకడం గానీ పశువులను అక్కడ తీసుకొచ్చి నీటి ట్యాంకు వద్ద వాటిని స్నానం చేయడం గానీ వాటికి నీటిని త్రాగించడం గాని చేయకుడదని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి అర్థమయ్యే విధంగా వారికి చెప్పాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, సిద్ధారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలించిన ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను సోమవారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర థియేటర్ సమీపంలో, శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయం మరియు మహాంకాళి దేవాలయం ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట వెంకటేష్, చంద్‌పాషా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

సిర్గాపూర్ నవంబర్ 25(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక పక్షాన నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్టో మండల స్థాయి నుండి జిల్లాకు ఆంగ్లమాధ్యమంలో వి.ప్రేమ్ దాస్ సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నల్లవాగు టిఎస్ డబ్ల్యూ.ఆర్.ఎస్ బి.కుమార్ సింగ్, సిర్గాపూర్ టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ ఎం.శృతి, తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.వైష్ణవి, ఎండీరియాజ్ .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాసర్, కేజీబీవీ సిర్గాపూర్ జె.భూమిక ఎంపిక య్యారు. వీరికి సంగారెడ్డి రాష్ట్ర స్థాయి పరీక్ష నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె.వరప్రకాశ్, గురునాథ్ వ్యవహరించారు. బి.విఠల్,వెంకట్ రాథోడ్, బి.రాములు, ఎల్.శ్వేత, ఏ.నవనీత, ఎల్.గీత పాఠశాల పక్షాన విద్యార్థినీ విద్యార్థులను తీసుకువచ్చి పరీక్షలు రాయించారు.

సన్న వడ్లకి 500 బోనస్ రైతులకి వరం : ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):
పరిగి మండలం మిట్టకోడూరు గ్రామంలో సోమవారం డిసియంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్

రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు సంతోషంగా వుండే విధంగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకి సన్న వడ్లకి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

ఎమ్మెల్యే తో మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిఐ

పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):
నూతనంగా పరిగి సిఐ గా సామా శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఛార్జ్ తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐ

సామా శ్రీనివాస్ రెడ్డి తాండూరు రూరల్ సీఐ గా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీ పై పరిగి వచ్చారు.

బాలిక అదృశ్యంపై పోలీసుల సీరియస్

-కేసును చేదించేందుకు ప్రత్యేక నిఘా
-మనవరాలి కోసం అవ్వ ఆరాటం

తాండూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:- బాలిక అదృశ్యంపై కరన్ కోట్ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన ఓ బాలిక స్థానిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే ఇంట్లో ఉన్న బాలిక స్వాతి

ఈ నెల 22న గ్రామంలోని ఓ దుకాణంకు వెళ్ళి ఉప్పు తీసుకొస్తానంటూ వెళ్లి తిరిగి రాలేదని బాలిక అవ్వ లాలమ్మ కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సామెల్ అనే అబ్బాయి వాగ్మాలం ప్రకారం ఎవ్వరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బాలికను పల్సర్ బైక్ పై తీసుకెళ్లారనే అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తన మనమరాలు స్వాతి ఆచూకీ కోసం ఆరాటపడుతూ ఎలాగైనా తన వద్దకు తీసుకురావాలని పోలీసులతో మొరపెట్టుకున్నట్లు వెల్లడించారు. తాండూరు మండలంలో జరిగిన బాలిక అదృశ్యం వ్యవహారంపై సీరియస్ గా తీసుకున్న పోలీసులు బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. బాలిక అదృశ్యం వ్యవహారం పై వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ విఠల్ రెడ్డి బాలిక అవ్వ లాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

గిరిజన లా విద్యార్థిని శ్రావ్య కు న్యాయం చేయాలి

- శ్రావ్య మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి
-అఖిల భారత గిరిజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్ నాయక్

పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):
రంగారెడ్డి జిల్లా కడ్తల్ పక్కన ఓ తాండకు చెందిన ఇస్లావత్ శ్రావ్య ఎల్బీనగర్ లోని మహాత్మా గాంధీ లా కాలేజీలో లా థర్డ్ ఇయర్ చదువుతూ కన్సల్టెన్సీ యజమాని నవీన్ కార్యాలయంలో ఫాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, గిరిజన లా విద్యార్థిని శ్రావ్యది ఆత్మహత్య కాదని లైంగిక వేధింపులు చేసి, హత్య చేశారని శ్రావ్య మృతికి కారకులైన నవీన్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత గిరిజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన జరిగిన కొద్ది సేపటికే సమాచారం తెలిసిన పోలీసులు హుటాహుటిన మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించడం అనుమానం వ్యక్తం చేశారు.శ్రావ్య మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజధానిలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

నూతన కాఫీ షాప్ ప్రారంభోత్సవం

పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మనం తాటి బెల్లం కాఫీ షాప్ ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్మన్ హాజరై షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ మౌలానా, మీర్ తాహేర్ అలీ, రవి కుమార్, టి.వెంకటేష్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి మున్సిపాలిటీ ప్రజలకు తీరబోతున్న తాగునీటి కష్టాలు

- 16 కోట్ల వ్యయంతో వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులు
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపల్ పరిధిలో 16 కోట్ల రూపాయలతో అమృత్ 2.0

పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్, త్రాగునీరు అందించాలన్న దృఢ సంకల్పంతో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి 5వ వార్డు తిరుమల వెంచర్ లో 13.10 కోట్ల వ్యయంతో ట్యాంక్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు.
13వ వార్డు వెంకటేశ్వర కాలనీలో 1.30 కోట్ల వ్యయంతో, 10వ వార్డు శ్రీనివాస కాలనీలో 1.10 కోట్ల వ్యయంతో ట్యాంక్ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ ఎ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, వైస్ చార్మెన్ అయూబ్, కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్, మల్లేష్, సర్వర్, అక్బర్, చిన్న నర్సింలు, అభరామ్ పంతులు, అనేమ్ ఆంజనేయులు, వెంకటరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లగచర్లను సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా జ్యోతి):
సోమవారం కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లెల శంకర్, నీలాదేవి లతో కలిసి లగచర్ల, రోటిబండ తండాలో జరిగిన సంఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజల నుండి తగు సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ... జరిగిన సంఘటన దూరదృష్టకరమని, తమ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, అధికారుల పై తిరగబడడం సరిఅయిన విధానం కాదని అన్నారు. సంఘటన జరిగిన పరిణామాల అనంతరం జరుగుతున్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంఘటనలో లేని వారిని కూడా పోలీసులు అరెస్టు చేస్తున్నారని ప్రజలు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా... ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పి దృష్టికి తీసుకు వెళ్తానని ఎవరు అధైర్య పడకూడదని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ తమ హక్కుల కోసం పనిచేస్తుందని, మీ బాధలు, సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే ప్రభుత్వం భూ సేకరణ చేపడుతుందని, బలవంతంగా భూసేకరణకు పూనుకోదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబడ్డ తాండ, పోలేపల్లి, హకీంపేట్ లలో భూ సేకరణ వివరాలను రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ తో పాటు ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, సంబంధిత అధికారులు ఉ

న్నారు.. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ కు చేరుకున్న ఎస్సి ఎస్ టి కమిషన్ చైర్మన్ కు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తదనంతరం మీడియా తో మాట్లాడారు.

ఘనంగా కొత్త కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

- హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

మేడిపల్లి (ప్రజా జ్యోతి) : బోడుప్పల్ మాజీ వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త

కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,బోడుప్పల్ అర్ కన్వెన్షన్ హాల్ లో కొత్త కిషోర్ గౌడ్ అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరాన్ని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కిషోర్ గౌడ్ బోడుప్పల్ గ్రామ పంచాయతీ నుండి వార్డ్ సభ్యుడిగా కార్పొరేషన్ లో కీలకమైన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో తనవంతు కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలకు సేవా చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు.జన్మదిన వేడుకల్లో బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,డిప్యూటీ మేయర్లు కొత్త స్రవంతి, కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మానసాదేవి హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్, ప్రగతి నగర్ లో పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములోని గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ , బ్రహ్మశ్రీ డా శ్రీ మాడుగుల నాగఫణిశర్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్ , పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , సెక్రెటరీ ధనరాజ్ యాదవ్ , అరవింద్ వెంకట్ రెడ్డి రంగారెడ్డి రాములు రవీందర్ తులసీదాస్ ఉమా జయ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

సిపివో కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు
షార్ట్ సర్క్యూట్ పై విచారణకు ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖలను ఆదేశించిన కలెక్టర్
కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం

సంగారెడ్డి, నవంబర్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :
సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ

కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఘటనకు సంబందించిన వివరాలు సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖ లను ఆదేశించారు. ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ కు సూచించారు. కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి):
వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభకార్యాలు, నుతన

వస్త్రాలంకరణ మరియు మొదటి పుట్టిన రోజు వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సంధర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి :
కేశంపేట గ్రామానికి చెందిన సిరిగిరి జంబులమ్మ నిరుపేద కుటుంబానికి చెందిన జంబులమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా కేశంపేట గ్రామానికి చెందిన గుండ్రాతి రమణయ్య గౌడ్ ఎల్ఐసి ఏజెంట్ మరియు సీనియర్ రిపోర్టర్ 5000 రూపాయలు తలసాని పవన్ కుమార్ రెడ్డి 3000 రూపాయలు మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మంచే కృష్ణయ్య గంజాయి దశరథం మారం వెంకటయ్య శ్రీరాములు గ్రామస్తులు పాల్గొన్నారు

నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

యాలాల్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:
యాలాల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరి సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి

సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. యాలాల మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుల అక్బర్ బాబా డైరెక్టర్ గోనే శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపోలు నాగయ్య అశోక్ నాయి యు శేఖర్ భూర్నపురి నర్సింలు మైను తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా ప్రజలకు బ్లడ్ కోసం స్పందిస్తున్న యువశక్తి ఫౌండేషన్

వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన నర్సింలు అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం పాలమూరు లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా, చికిత్స కోసం శరీరంలో సరిపడారక్తం లేనందున రక్తం ఎక్కించుకోవలసిందిగా వైద్యులు తెలపారు. దీనితో నర్సిములు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ముదిరాజ్ ను సంప్రదించారు. వెంటనే తన గ్రూపు సభ్యుడైన రాఘవేందేర్ చేత రక్తదానం చేసి అండగా నిలిచారు. రక్తదానం చేసి తమకు అండగా నిలిచిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాగితాల మధు ముదిరాజ్, వారి బృందానికి నర్సిములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, కరుణాకర్ రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలి

వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 25(ప్రజా జ్యోతి):
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ

గావించారు. డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. డాటా ఎంట్రీ గాను అదనంగా కలెక్టరేట్ నుండి కంప్యూటర్లను పొందాలని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు కలెక్టర్ సూచించారు. ముందుగా వికారాబాద్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి డార్మెంటరీ, వంటగది, బోజన శాలలో విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

-ఇంద్రేశం పంచాయతీ అధికారి సుభాష్ ఆధ్వర్యంలో కూల్చివేతలు

ప్రజాజ్యోతి/పటాన్ చెరు (నవంబర్25):
బహుళ అంతస్తుల నిర్మాణాలలో నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన అక్రమార్కుల భరతం పడతామని ఇంద్రేశం పంచాయతీ అధికారి

సుభాష్ తెలిపారు,జిల్లా ఉన్నత అధికారాల ఆదేశాల మేరకు ఇంద్రేశం పంచాయతీలోని పిఎన్ఆర్,నవ్య కాలనీలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడం జరిగిందని తెలిపారు, కుల్చివేతల కార్యక్రమం నిరంతరం జరుగుతుందని, భవిష్యత్తులో అనుమతులు ఉన్నంత మేరకే నిర్మాణాలను కొనసాగించుకోవాలని బహుళ అంతస్తుల యజమానులకు తెలిపారు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

సాయిబాబా ఆలయానికి 51,116 రూపాయలు విరాళం

చొప్పదండి,నవంబర్ 25 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ అభివృద్ధికి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పిట్టల వెంకటేష్- లక్ష్మి దంపతులు రూ.51,116 విరాళంగా సోమవారం అందజేశారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం

హనుమంత రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని, ఆలయ ట్రస్ట్ సభ్యులుగా చేరాలనుకుంటే కమిటీని సంప్రదించాలని కోరారు. ట్రస్ట్ కోశాధికారి దండే లింగన్న, కార్యదర్శి దూస రాము, సభ్యులు దూసలక్ష్మి నరసయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు,అనుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కార్యాలయంలో సమావేశం

చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల గ్రామపంచాయతీ వార్డుల అనుబంధ ఓటర్ల జాబితా నిమిత్తం ఈనెల 26న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ వేణుగోపాలరావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024 గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుబంధ ఓటర్ల తయారీ, నవీకరణ పై జరిగే సమావేశానికి రాజకీయ పార్టీల బాధ్యులు హాజరుకావాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు అభినందనలు

గోదావరిఖని , నవంబర్ 25(ప్రజాజ్యోతి)
గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ రాహుల్ ను కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.సోమవారం కళాశాలలో జరిగిన అభినందన సభకు ప్రిన్సిపాల్ డా. జైకిషన్ ఓఝా హాజరై రాహుల్ కు పుష్పగుచ్చం

అందజేసి,శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటాడుతూ జలగావ్ లోని నార్త్ మహారాష్ట్ర యూనివర్సిటీలో ఈ నెల 12నుంచి నుంచి 21 వరకు నిర్వహించిన వెస్ట్ జోన్ ఎన్ ఎస్ ఎస్ ప్రీ ఆర్ డీ సి - 2024 కు సంబంధించి 10 రోజుల కాంప్ లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ మామిడి రాహుల్ పాల్గొని ప్రశంసా పత్రాన్ని సాదించాడం గొప్ప విషయమన్నారు.అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. మనోహర్ మాట్లాడుతూ 10 రోజుల పాటు నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రీ ఆర్ డీ సి %-% 2024 కాంప్ లో తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబిస్తూ ప్రదర్శించిన పెద్దపులి,బోనాల పాటలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో తన ప్రతిభను కనబరిచాడని చెప్పారు.శాతవాహన యూనివర్సిటీ నుంచి ఇద్దరు వాలంటీర్లు మాత్రమే ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్స్,అధ్యాపక,అధ్యాపకేతర బృందం,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కలిసి రాహుల్ కు అభినందనలు తెలిపారు.ప్రతిష్టాత్మకమైన ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కీర్తిని నలుదిశలా వ్యాపింపజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఏ.సాంబశివ రావు,డా.ఎం.నరేష్,డా. డి.కిరణ్మయి,సీనియర్ అధ్యాపకులు డా.సుబ్బారావు,లెఫ్టనెంట్ బి తిరుపతి,పి సవిత,డా.శారద,శ్రీదేవి,డా.శంకరయ్య,పి.ఉషా రాణి,డా.రామకృష్ణ,డా.సురేష్ పాల్గొన్నారు.

సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో వనభోజనాలు

చొప్పదండి ,నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
కార్తీకమాసం సందర్భంగా చొప్పదండి సాయి మహిళా సేవా సమితి సభ్యులు కార్తీకమాసం వన బోజనాల కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు.గోదావరి స్నానాల అనంతరం ముక్తీశ్వర స్వామి ని దర్శనం చేసుకొని వన భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్

వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మిసాంబయ్య,సాయిబాబా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి,అరుణ , దండె లింగన్న, లావణ్య, దూస రాము,లావణ్య ,దూస లక్ష్మినర్సయ్య,శారద ,కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు,విజయ ,పిట్టల లచ్చన్న, పద్మావతి, దూస రమేష్,అరుణ, మంద అంజయ్య, విజయలక్ష్మి , తిక్క శివ శంకర్,అనూరాధ, మంచికట్ల విఠల్, చింతల రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై సారథి కళాకారుల కళాజాత

చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రజా పాలనపై కలెక్టర్ పమేలసత్పతి, డిపిఆర్ఓ లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం పలు ప్రదర్శనలిచ్చారు. సారథి కళాకారుల మురళి బృందం చామనపల్లి, నగునూరు, దుర్నేడ్ గ్రామాలలో ఆరు గ్యారెంటీ లపై పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, కారో బార్లు, కళాకారులు వాణి, శ్రీకాంత్ చారి, శ్రావణ్, సోనీ, రాధ, సంధ్య ,ఉదయ ,అర్చన తదితరులు పాల్గొన్నారు.

రేపు ఖని లో గోదావరి మహా హారతి

హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం

గోదావరిఖని , నవంబర్ 25(ప్రజాజ్యోతి):
గోదావరిఖని సమ్మక్క సారలమ్మ తీర్థ స్థలంలో బుధవారం

సాయంత్రం గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో గోదావరి హారతుల కార్యక్రమం 2012 లో మొదట సారి బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు నేతృత్వంలో ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ప్రారంభమయ్యాయని వెల్లడించారు.ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గే వార్ జన్మస్థలమైన నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి మొదలుకొని భద్రాచలం పుణ్యక్షేత్రం వరకు 8 జిల్లాలలోని 76 స్థలాలలో హారతి ఉత్సవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఋగ్వేద కాలం నుండి నదులకు హారతులు ఇచ్చే సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. దురదృష్టవశాత్తు వందల సంవత్సరాలు పాశ్చార్యులు మన దేశాన్ని పాలించిన కాలంలో భారతీయ సాంస్కృతిక వైభవాన్ని విచ్ఛిన్నం చేయడంతో పాటు దేవాలయాల విధ్వంసం జరిగిందని చెప్పారు.నదిహారతుల పూజా పద్ధతి తిరిగి తెలంగాణలో గోదావరి హారతి ఉత్సవ సమితి ప్రారంభించిందని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం నెల రోజులు ఈ ఉత్సవాల నిర్వహిస్తుండడం హర్షనీయ మన్నారు. కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఒజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతు దక్షిణ గంగ గా పిలువబడే పవిత్ర నది గోదావరి శివుని జాటాజుటాము నుంచి గౌతమమహాముని కోరిక పై ఉద్భవించిందన్నారు .రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి తల్లి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.విలేకరుల ఈ సమావేశంలో హారతి ఉత్సవ సమితి ఆహ్వాన సమితి సభ్యులు ఈసంపల్లి వెంకన్న,గజల్లి వెంకటేశ్వర్లు,తాటిపెల్లి వెంకన్న,కోదూరి రమేష్,పొన్నం ఆంజనేయులు,అంశాల వీరేశం,గుండా మంజుల,ఆవునూరి శైలజ,యాద మమత,రజిత,స్రవంతి, రాధారపు కనుకయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ

సుల్తానాబాద్ నవంబర్ 25(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమంలో భాగంగా.. అర్చకులు సుంపటం కార్తీక్, రవీందర్, దత్తాత్రేయ, కార్తీక్ ఆచార్యుల సారధ్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హెూమము అనంతరం అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూపం దీపం, మహా నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనము అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు, అయ్యప్ప మాలధారులకు దేవాలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి సతీష్ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ.. భవ్యమైన మందిరంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ యొక్క విశిష్టతను తెలుపుతూ దేవాలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణాకటాక్ష కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ప్రార్థించారు. అలాగే భక్తులు, దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు.



ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు శనిగరపు శంకరయ్య మిట్టపల్లి మురళీధర్ గురుస్వామితో పాటు అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం

విద్య తోనే ఏదైనా సాధ్యం.. క్రమశిక్షణ తో ఉన్నత స్థానాలు అధిరోహించాలి: ఏసీపీఎం రమేష్

ముత్తారం నవంబర్ ,25 (ప్రజా జ్యోతి)
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,

ఐ.జి ఆదేశాల మేరకు ముత్తారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో దర్యాప్తుర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి కొత్తగా పెళ్లి కార్డ్స్ %ూర్రాఖ% ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారు అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల https://www.cybercrime.gov.in కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఏసీపీ తెలిపారు.

కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేదు అలవాటులకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలి అని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చలని, వారికీ, అధ్యాపకులకు, స్కూల్ కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం హాస్టల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను రూములను, పరిశీలించారు పాఠశాల ఆవరణను పరిశీలించి, పిచ్చి మొక్కలు విపరీతంగా ఉండటంతో వెంటనే బ్లేడ్ ట్రాక్టర్ ను తెప్పించి హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించరు.
ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, ముత్తరం ఎస్ఐ నరేష్, కానిస్టేబుల్ రమేష్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొన్నం

హుజురాబాద్, నవంబర్ 25, ప్రజా జ్యోతి :
సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సోమవారం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి..

మెట్పల్లి ప్రజా జ్యోతి నవంబర్ 26:
పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరారు. హైదరాబాదు లోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. మెట్పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని

జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని. పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరినట్లు పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి): చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ (శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

శాలువాలతో సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్, వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోడ్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య- అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో సోమవారం కాంగ్రెస్ లో చేరారు.కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ

కట్టుబడి ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తామని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు. కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్,నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు

సుల్తానాబాద్,నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :
పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సుల్తానాబాద్ మండల గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో జి రమ్య ప్రథమ స్థానంలో నిలిచింది. జావలిన్ త్రో 12 సంవత్సరాల విభాగంలో జోయా నవాజ్ ప్రథమ స్థానంలో నిలువగా హఫ్సా ఐమాన్ ద్వితీయ స్థానం నిలిచి గౌసియా తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం వి అన్నపూర్ణ, పిడి ప్రణయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

బాధితుడికి అండగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేంధర్

టేకులపల్లి,నవంబర్ 25, ప్రజాజ్యోతి : మండలంలోని గంగారం గ్రామం పంచాయతీ లోని జోగా ముత్యయ్య గడ్డి ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తి గా కాలిపోయిన ఘటన గంగారం లో చోటుచేసుకున్నది. ఇట్టి బాధితులకు అండగా

నేనున్నానని జిల్లా కాంగ్రెస్ నాయకుల కోరం సురేందర్ ముందుకొచ్చి వారికి ఆర్థిక సహాయము,ఇంటిలోని పంట సామాను బాధితులకు సోమవారం జిల్లా నాయకులు కోరం సురేంధర్ అందజెశారు. అనంతరం మండలం రెవిన్యూ ఆర్ ఐ తో పంచానమా జరిపించి బాధితులకు ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సాయం అదేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, బానోత్ రవి, ముచ్చ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి : ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన మండలంలోని లచ్చగూడెం సమీపంలో

జరిగింది. కోయగూడెం నుంచి కిష్టారం వెళ్తున్న క్రమంలో పల్సర్ బైకు అదుపుతప్పి కాలువలో పడడం జరిగింది. పల్సర్ బైకుపై ఉన్న ఇద్దరు వ్యక్తులు వట్టం ప్రదీప్, గుమ్మడి నరేష్ లకు తీవ్రమైన గాయలైన వారిని ఆ రోడు లో పోతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గమనించిన వారి కి సహాయక చర్యలు చేశారు. అనంతరం 108 కు, బాధితుల కుటుంబాలకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు.

కెఓసి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

ఐ ఎఫ్ టి యు డిమాండ్

టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి : కే ఓ సి నుండి ఇల్లందు నవభారత్ బిపిఎల్ కొత్తగూడెం ఇతర ప్రాంతాలకు బొగ్గు సరఫరా చేస్తున్న బొగ్గు లారీల వలన పెట్రాంచెలక,సామ్య తండా,తుమ్మలచెలకస్టేజి,అంజనేయపాలెం, అందుగుల గూడెం, టేకులపల్లి తదితర గ్రామాలలో రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోవడం మూలాన దుమ్ము దూళితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాహనదారులు పాదాచారు లు అనేక అవస్థలు పడుతున్నారని భారత కార్మిక సంఘాల సామాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. దుమ్ము ధూళితో దగ్గు జలుబు అస్తమా ఇంకా ఇతర రకరకాల వ్యాధులతో మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను సింగరేణి విస్మరిస్తుందని అన్నారు.సింగరేణి యాజమాన్యం వస్తున్న దుమ్ము ,దూళి ని ప్రత్యక్షంగా చూసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు .తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టకపోతే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాకపోకలను అడ్డుకుంటామని ఆయన సింగరేణి యాజమాన్యమును హెచ్చరించారు.

ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి : మండలం కేంద్రలోని బస్టాండ్ సెంటర్ నందు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో

బేతంపూడి సొసైటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ లక్కినేని సురేందర్ చేతుల మీద గా డిసెంబర్ 09వ తేదీన జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్,సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్,మాజీ సర్పంచ్ రామా నాయక్, మాజీ ఎంపీటీసీ లు అప్పారావు, బాలకృష్ణ నాయక్, కిషన్ నాయక్, సత్య నారాయణ ,చందర్ నాయక్, రవి నాయక్, శ్యామ్, లచ్చు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండలం మహిళా కమిటీ ఎన్నిక

భద్రాచలం టౌన్, నవంబర్ 25(ప్రజాజ్యోతి)

భద్రాచలం పట్టణంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీలో భద్రాచలం మండలం అధ్యక్షులుగా గుండె సుహాసిని మాదిగ,అధికార ప్రతినిధి వల్లిపాక సునీత మాదిగ, ఉపాధ్యాక్షులుగా చింతాభవాని మాదిగ, ప్రచారకర్యాధికారిగా వల్లే పాక జ్యోతి మాదిగ, కోశాఖాధికారీగా మంద నవీన మాదిగ,ప్రచార కార్యదర్శి మంద కుమారి మాదిగ,గౌరవ సలహాదారులుగా :వేల్పుల సూర్యవాణి జిల్లా అధ్యక్షురాలు ఎంఎస్పి పార్టీ తేల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధిగా మొత్తం 10 మందితో ఒక కొత్త కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నిర్మాణం లో ఈసంపల్లి కృష్ణ మాదిగ సభ అధ్యక్షులుగా ఉండి కమిటీ ని ప్రకటించరు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు బోయ జగన్నాధం మాదిగ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ. ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు దెపంగి రామయ్య మాదిగ . ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ,సీనియర్ నాయకులు రావుల పల్లి ఈశ్వరయ్య మాదిగ,వొంగూరి రామ్మూర్తి మాదిగ,చింతల మోహనరావు మాదిగ తదితరుల పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక వనభోజనాలు

కొత్తగూడెం,నవంబర్25,ప్రజాజ్యోతి : కొత్తగూడెం కమ్మ సేవ సమితి కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. వనబోజనాల కార్యక్రమాన్ని కమ్మ కులస్థులు సోమవారం కొత్తగూడెం ఫారెస్ట్ సెంట్రల్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు కుల పెద్దలు నీవాలులు అర్పించారు. ఆధ్యాత్మికత,

ఐక్యతకు స్నేహభావాలకు కార్తీకమాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని తుమ్మల నాగేశ్వరావు అన్నారు.వనభోజన మహోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ముందుగా ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ, జిల్లా వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. సామాజిక సేవా రంగాల్లో కొత్తగూడెం కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరి కి ఆదర్శంగా ఉండాలన్నారు.పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగానిర్వహిస్తున్నామని,ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న కొత్తగూడెం కమ్మ సేవ సమితి అభినందనీయమన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతల నుంచి కమ్మకులస్థులు గ్రామాలలోని కమ్మ కుటుంబ సభ్యులతో భారీగా తరలివచ్చారు. పూజా పాటు కార్యక్రమాలతో మహిళలకు, చిన్న పిల్లలకు, యువత కు ఆటపాటలు ఈ కార్యక్రమాలతో సాంస్కృతిక, మిమిక్రీ రమేష్ కార్యక్రమం, ప్రదర్శనలతో వనభోజన మహోత్సవం దిగ్విజయంగా కొనసాగిచారు.తన మన బేధం లేకుండా కమ్మ కులంలో రాజకీయలను మనం దూరంగా పెట్టి ఐక్యత పెంచుకోవాలి అని వారు అన్నారు. రాజకీయం కేవలం ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయంలో వున్నాను. మేము ఇంత వరుకు తప్పు చేయలేదు.ఈ రాజకీయం జీవితంలో చేయము, కమ్మ జాతి

చెడు పేరు తెము అని ఈ సభ ముఖం తెలిపారు. ఈ జీవితం నిప్పు లాంటి జీవితం ప్రాణంమైన తీసుకుంటా కానీ కమ్మ జాతి కి చెడు తెము అని వారు తెలిపారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మొట్ట మొదట విలేకర్ ను నా ప్రస్థానం మొదలయింది అని తెలిపారు.45 వ సంత్సరాల రాజకీయం నాగమ్యం నడుస్తుంది అప్పుడి నుండి ఇప్పటి వరకు మన కమ్మ కులస్తులు గురించి కమ్మ అంటే అమ్మ గుర్తు వస్తుంది అని అన్నారు. కమ్మకులం అంటే వ్యవసాయం అని చెప్పుకుంటారు అని అన్నారు. ఎన్టీఆర్

కాలం నుంచి ఇప్పటి వరకు అభివృద్ధి చేసుకుంటూ వస్తూన్న నాయకులు మన వారు అని అన్నారు. మన కమ్మ కుల యొక్క కుటుంబ చూసి వేరే వారు తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం కుల పెద్దలు భద్రాచలం కమ్మ అధ్యక్షులు, ఇల్లందు డి వెంకటేశ్వర్ల, కోనేరు పూర్ణచంధర్, రాష్ట్ర కమ్మ కార్యదర్శి తదితరులు కమ్మ కులస్తులు పాలుగోన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

– దాతృత్వం చాటుకున్న లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు

కల్లూరు నవంబర్ 25(ప్రజా జ్యోతి) : మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా భీఖ్యా కు ఇటీవల

రెండు కిడ్నీలు కోల్పోయి ఆర్థిక పరిస్థితి బాగలేక ధైన్య స్థితిలో ఉండగా అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రధాన అనుచరుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు భీఖ్యా నివాస గృహానికి వెళ్ళి అతని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు కలసి భీఖ్యా కు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు,కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు,కిష్టయ్య బంజరు రాజబోయిన శ్రీనివాసరావు,బైర్ల కాంతారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ కాలనీ కంభంపాటి పుల్లాచారి,ప్రవీణ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి సాధనలో సిహెచ్పి ఉద్యోగుల కీలక పాత్ర

ఇల్లందు, నవంబర్ 25, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఉత్పత్తి సాధనలో సిహెచ్పి ఉద్యోగులు కీలక పాత్ర వహించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ అన్నారు. సోమవారం సిహెచ్పి లో జియంకు ఆత్మీయ అభినందన సభ

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా ఉత్పత్తి సాధించడంలో సిహెచ్పి ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. మన ఏరియా నుండి రైలు మార్గం ద్వారా రవాణా చేస్తున్న బొగ్గును సరైన సమయానికి లోడింగ్ అందించి ఏరియా ముందంజలో నిలుపుటకు కృషి చేస్తున్నారని, ఉద్యోగులు భద్రతపరమైన అన్ని అంశాలను పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు లేకుండా రక్షణ సూత్రాలను పాటిస్తూ పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి సేఫ్టీ ఆపరేటింగ్, కోడ్ అఫ్ ప్రాక్టీసు, లాగ్ అవుట్ ట్యాగ్ అవుట్ సిస్టం పాటిస్తూ పనిచేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో .హెచ్.పి ఇన్చార్జ్ క్రిస్టఫర్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

బీసీ నేత ఆర్. కృష్ణయ్య హాజరైన సభలో పాల్గొన్న బాలకృష్ణ..

తల్లాడ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):

హైదరాబాదులోని రవీంద్ర భారతి కార్యాలయంలో తలపెట్టిన బీసీల సమరభేరి సభకు మాజీ రాజ్యసభ సభ్యులు, బీసీ జాతీయ నాయకులు ఆర్. కృష్ణయ్య ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థి విభాగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న నిధులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సభకు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై కలెక్టర్ కు ఫిర్యాదు

పాలేరు నవంబర్25 ప్రజా జ్యోతి

ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుందని ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ లో నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి కత్రం పుష్పరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకం మైసయ్య మాట్లాడుతూ...పొన్నెకల్లు పంచాయతీ పరిధిలో గల మసీదు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 409లో 6.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అట్టి భూమిలో 4.04 ఎకరాలు రాళ్ల బండలతో బంజరాయి భూమి ఉన్నదని, అట్టి భూమికి ఆనుకుని ఉన్న ఓ ఫ్యాక్టరీ యజమాని బయ్యారం గ్రామ వాస్తవ్యుడు అంజిరెడ్డి ఆ పంచరాయి భూమిని ఆక్రమించి అక్రమంగా తవ్వకాలు జరుపుతూ, రాళ్ళను బండలను బ్లాస్టింగ్ చేసి పగలగొడుతూ ఆక్రమించుకున్నాడని, రాత్రికి రాత్రి ప్రోక్లైన్ల సహాయంతో అడ్డుగా ఉన్న బండరాలను, వృక్షాలను తొలగించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తున్నాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఖమ్మం రూరల్ మండల తాసిల్దార్ తో పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని తెలిపారు. ప్రభుత్వ భూములలో ఈ అక్రమ కట్టడాలను నిషేధించాలని, సంబంధిత బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు. గతంలో తహసిల్దార్ కు ఇచ్చిన వినతి పత్రాలు ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన ఫోటోలు, బాంబు బ్లాస్టింగ్లకు సంబంధించిన ఫోటోలను ఫిర్యాదుకు జత చేసి ఖమ్మం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ సెల్లో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రాజుతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనకం మైసయ్య ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుద్ధ సిలువ దేవాలయంలో కన్నుల పండుగగా సెమీ క్రిస్మస్ వేడుకలు

తిరుమలాయపాలెం, నవంబర్ 25, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పరిశుద్ధ

సిలువ దేవాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, క్రిస్మస్ పాటల నృత్యాలతో కన్నుల పండుగల సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నెల రోజుల ముందుగానే నవంబర్ 25 సెమీ క్రిస్మస్ జరుపుకొని నెల రోజుల ముందు నుండి క్రైస్తవుల ప్రధానమైన పండుగ క్రిస్మస్ ను భక్తిశ్రద్ధలతో నెల రోజులు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. సెమీ క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆది నుండి ఉన్న దేవుడు, భూమ్యాకాశములను సృజించిన దేవుడే ప్రజలను వారి పాపాల నుండి విముక్తులను చేసి ప్రజలకు రక్షణ కల్పించుటకు నరవతారిగా భూమిపై జన్మించిన సందర్భమే క్రిస్మస్ పండుగ అని, భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు నాధుని స్మరించి, కీర్తించి లోక రక్షకుని ఆశీర్వాదాలు పొందుకోవాలని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో డైసెస్ నెంబర్స్ పదముముత్తుం కిరణ్ కుమార్, కొప్పుల మీనా, జమ్మి జైపాల్, గ్రూప్ మెంబర్ మందపాటి రజిని, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ కోట భాగ్యమ్మ, ఉండేటి ప్రకాష్ ఫాస్ట్రేట్ సెక్రటరీ తూమాటి అజరయ్య, ట్రెజరర్ పూజ వెంకటరత్నం, యూత్ సెక్రెటరీ కొప్పుల దిలీప్, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు: అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం సాయంత్రం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధిర లోని వర్తక సంఘ భవనంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మరో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మంలో అలేఖ్య సారథ్యంలో బృందం జయ జయహే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా కళా ప్రదర్శన చేశారని అదనపు కలెక్టర్ అభినందించారు. అంతకుముందు తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మధిమునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

రాజంపేట, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం ప్రతి పరిస్థితిలోనూ పూర్తి మద్దతు అందిస్తామని, రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్

ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి అన్నారు. రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ, అన్నారం గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నాగిరెడ్డిపేట్,నవంబర్ 25(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్ గ్రామంలో గల వేణుగోపాల స్వామి ఆలయంలో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు అత్యంత వైభవంగా 33 మంది పుణ్య దంపతులచే నిర్వహించారు. ఈ

సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, అష్టలక్ష్మీ పూజాది క్రతువులు అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకుని చివరి సోమవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చన, కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలన పూజలు, వేధమంత్రోచ్చరణాల మధ్య కన్నుల పండువగా జరిగింది. వేదమూర్తులైన గోపాలాచార్య,కృష్ణమచారిలు వ్రత కథా ప్రవచనం కడు రమ్యంగా వ్రత కథలో ఉన్న నీగుడు రహస్యలను విడమర్చి వివరించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళాజాత

రాజంపేట, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):
ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు రాజంపేట మండల కేంద్రంతో పాటు శివాయిపల్లి, తలమడ్ల గ్రామాల్లో కళాకారుల బృందం కళాజాత కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయని బృంద ప్రతినిధి ఆకుల మహేందర్ తెలిపారు. డిసెంబర్ 7న

ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు ఆటపాటల ద్వారా వివరించడమే ఈ కళాజాతల ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రెడ్డి, నాగరాజు, ప్రశాంత్, కాశీరాం, సవిత, లత పోశెట్టి తదితర కళాకారులు పాల్గొని తమ నృత్యాలు, పాటల ద్వారా ప్రజల్ని ఆకట్టుకున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలను ఉత్సాహంగా ఆహ్వానించడమే కాకుండా, అందులో పొందుపరిచిన సమాచారాన్ని వినూత్నంగా స్వీకరించారని నిర్వాహకులు పేర్కొన్నారు.

రూ.1000 తగ్గిన పసిడి

గ్లోబల్ మార్కెట్‌లో 1.45 శాతం పడిపోయిన గోల్డ్

హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి): యూఎస్ డాలర్ బలం కోల్పోవడంతో పాటు ప్రాంతీయ-రాజకీయ ఉద్రిక్తతలు క్రమంగా సద్దుమణగడంతో గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్ ఈ రోజు 1.45 శాతం పడిపోయింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 2,672 డాలర్ల వద్దకు చేరింది. ఈ రోజు, మన దేశంలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 1,090 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 1,000 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 820 రూపాయల చొప్పున తగ్గాయి. కిలో వెండి ధర 500 రూపాయలు దిగి వచ్చింది.హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,550 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,000 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ. 58,910 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో రూ. 1,00,500 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,550 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ. 72,000 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ. 58,910 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ. 1,00,500 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది. మన దేశంలో, 10 గ్రాముల 'ప్లాటినం' ధర రూ. 26,140 వద్ద ఉంది. హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం సహా దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధర అమల్లో ఉంది. పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేట్లు పెరగడం/ తగ్గడం వల్ల మన దేశంలోనూ ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్‌లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి/ తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ప్రాంతీయ-రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకుల వద్ద పసిడి నిల్వలు, వడ్డీ రేట్లలో మార్పులు, వివిధ జ్యువెలరీ మార్కెట్లలోని డిమాండ్‌లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి.

అడుగు కదలని ఏరియా ఆసుపత్రి నిర్మాణం

- పడకేసిన 100 పడకల ఆసుపత్రి
- ఏరియా ఆసుపత్రికి రూ.17.50 కోట్లు మంజూరైనా నిర్మాణానిక నోచుకోని వైనం
- పట్టించుకోని ఎమ్మెల్యే, సరైన వైద్య సిబ్బంది లేక ప్రజలకు అందని వైద్యసేవలు
- కోటి వ్యాయంతో నిర్మించిన ఆక్సీజన్ ప్లాంట్, పవర్ జనరేటర్ నిరుపయోగం
- బొక్కల, కండ్ల పండ్ల డాక్టర్ పోస్టులు కాళీ
- అల్ట్రాసౌండ్ మిషన్ ఆపరేటర్ రేడియాలజిస్టు లేక ప్రయివేట్ పయనమైన గర్భిణులు

చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):
నియోజకవర్గంలో పెరుగుతున్న పాపులేషన్కు దృష్టిలో ఉంచుకొని చేవెళ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి)ను గత ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు రూ. 17కోట్ల 50లక్షలు మంజూరు చేసింది. ఈ 30 యేండ్ల చేవెళ్ళ ప్రజల కల కాగితాలకే పరిమితమైంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి ఏరియా ఆసుపత్రిగా మారేందుకు అడుగు ముందుకు

పడడంలేదు. పాపులేషన్కు తగిన వైద్య సిబ్బంది లేక తీవ్ర ఇబ్బంది నెలకొంది. యేండ్లు గడిచిన 100 పడకల ఆసుపత్రి ఊసే లేదు. ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరై ఏడాదిన్నర గడిచిన ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణ జాప్యంతో నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఏర్పడింది.
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను అప్గ్రేడ్ చేసి ఏళ్లు గడుస్తున్నా దీని స్థాయి పెరగలేదు. 100 పడకల ఆసుపత్రిగా 2022 సంవత్సరంలో గత ప్రభుత్వం అప్గ్రేడ్ చేసింది. ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.17.50 కోట్లు మంజూరు చేసింది. ఏడాదిన్నర క్రితం నిధులు మంజూరైనప్పటికీ, అసుపత్రి నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అసుపత్రి నిర్మాణం కోసం స్థల సేకరణ చేపట్టాల్సి ఉంది. ఇటు నాయకులు అటు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారుల

రాతపూర్వక ఆదేశాలు వస్తేనే స్థలాన్ని కేటాయిస్తామని రెవన్యూ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 58 మంది వైద్య సిబ్బందికి 31 మంది ఉన్నారు. 28 పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 20 మంది డాక్టర్లు ఉండాల్చింది 11 మంది మాత్రమే ఉన్నారు. 9డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 11 మంది డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటలేరు. డాక్టర్స్ అందరు నగరం నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. వంతుల వారీగా వైద్యం అందిస్తున్నారు. ఆర్థో పెడిక్, కండ్ల డాక్టర్, డెంటల్ డాక్టర్ లేకపోవడంతో పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఓపీ సంఖ్య విపరీతంగా పెరిగింది. రోజుకు 400-500 వరకు ఉంటుంది. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో సంత ఉంటంతో రోగుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. మెరుగైన వైద్య సౌకర్యం అందకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఆసుపత్రిలో బ్లెడ్ బ్యాంక్ లేకపోవడంతో ఆపరేషన్ సమయంలో రక్తం కోసం నగరానికి వెళుతున్నారు.

గర్భిణులకు స్కానింగ్ కష్టాలు..

కడుపులో బిడ్డతో 42 కిలో మీటర్ల మేర ప్రయాణం చేస్తున్నారు. నగరానికి వెళ్లి స్కానింగ్ చేయిస్తున్నారు. పేరుకే పెద్దాసుపత్రి కానీ.. ఇక్కడ గర్భిణులకు అవసమయ్యే అల్ట్రాసౌండ్ మిషన్ లేదు. గత 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం సరఫరా చేసిన యంత్రం పనిచేయడం లేదు. అల్ట్రాసౌండ్ తో పాటు రేడియాలజిస్టు లేదు. ముగ్గురు గైనకాలజిస్టులు ఉన్నప్పటికీ వారానికి రెండు సార్లు చుట్టపు చూపులా ఇలా వచ్చి అలా వెళుతున్నారు. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి దగ్గరలో ఉంటంతో అక్కడికి రెఫర్ చేస్తున్నారు. అక్కడ డెలీవరికీ కోసం అందని మొత్తంలో గుంజుకుంటున్నారు. ల్యాబ్ టెక్నిషియన్ ఒక్కరే ఉండటంతో ఇబ్బందులు నెలకొంటున్నాయి.

రూ. 80 లక్షల ఆక్సీజన్ ప్లాంట్ నిరుపయోగం

కరోనా సమయంలో ఆక్సీజన్ కోసం అల్లాడుతున్న సమయంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) ప్రతినిధులు రూ.80 లక్షలు ఖర్చు పెట్టి ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 250 ఆక్సిజన్ సిలిండర్లను ఉత్పత్తి చేసే సామార్థ్యం ఉంది. ఆక్సిజన్ సిలిండర్ కొనసాగించేందుకు అవరమైన రూ. 10 లక్షలకు పైగా విలువ చేసే పెద్ద జనరేట్ను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇచ్చారు. ఏ ఒక్క రోజు కూడ ఈ ప్లాంట్ ను వినియోగించిన దాఖలాలు లేవు. 10 లక్షలు ఖరీదు చేసే జనరేటర్ కూడ ఎండకు ఎండుతూ... వానకు నానుతూ.... దర్శనమిస్తుంది. దాతలు ఇచ్చిన మరో జనరేట్ కూడ వినియోగంలో లేదు. ప్రత్యేకంగా విద్యుత్ క్రూన్స్ఫార్మర్ లేకపోవడంతో ఓల్టేజీలో హెచ్చుతగ్గులతో డయాలసిస్ కేంద్రంలో ఇటీవల షాట్ సర్యూట్ వచ్చి వైరింగ్ మొత్తం పాడైంది. విద్యుత్ అధికారులు ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో తరచూ ఓల్టేజీలో హెచ్చుతగ్గులు వస్తూన్నాయంటున్నారు. ఆక్సిజన్ ప్లాంట్ కొనసాగాలంటే. ప్రత్యేకంగా విద్యుత్

ట్రాన్స్ ఫార్మర్ అవసరమని వైద్యులు, సూపర్డెంట్ చెబుతున్నారు.

ఆసుపత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్

వంద పడకల ఆసుపత్రి ఆస్పత్రి నిర్వహణ తదితర అంశాల గూర్చి చేవెళ్ల పి హెచ్ సి సెంటర్ సూపరింటెండెంట్ వివరణ. తెలంగాణ వైద్య సేవలు మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఎంఎస్ఐడీసీ)వారు స్థల పరిశీలన చేయాల్సి ఉంది. దామరగిద్ద గ్రామ రెవిన్యూలో 10ఎకరాలు, కందవాడ గ్రామ రెవిన్యూలో 7 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఏరియా ఆసుపత్రి స్థల పరిశీలనకు సంబంధించిన ఫైల్ టీఎస్ఎంఎస్ఐడీసీ వద్ద ఉంది. ఆక్సిజన్ ప్లాంట్ డయాలసిస్ తదితర ఆసుపత్రి అవసరాలకు రన్ చేయడానికి విద్యుత్ అవసరం. ఆస్పత్రికి సపరేట్ ట్రాన్స్ఫార్మర్ మీటర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు లెటర్ పెట్టాం. సిఎస్ ఆర్ ఫౌండేషన్ తరపున డొనేట్ చేసిన 250 కేబి,జనరేటర్ ఉంది. స్థానిక ఎంపిపి డొనేట్ చేసిన15 కేబి జనరేటర్ ఉంది.మరో 30 కేబి జనరేటర్ కూడా ఉంది. గతంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల డయాలసిస్ సెంటర్లో అగ్నిప్రమాదం జరిగింది. ఏవివిపి ఏఈ వాళ్లకు లెటర్ పెట్టాం. రేడియాలజిస్ట్ పోస్ట్ మార్టమిస్ట్ లేరు.

అందువల్ల గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ పరీక్షలు లేకపోతున్నాం. బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి వికారాబాద్ పంపిస్తున్నాం. డాక్టర్స్ స్టాఫ్ మొత్తం 20 మంది. ఇందులో 10 పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు.

సామాజిక బాధ్యతతో ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,యూనియన్ బ్యాంక్ చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో (%జూ=%) భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాద్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు. ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు

వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు,

సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్మ్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు. ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.

లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

శివసేన శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

మొదటిపేజీ తరువాయి..

అక్టోబర్ 28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. కానీ, గత ఏడాది తో పోల్చితే ఈసారి స్వల్పంగా దరఖాస్తులు తగ్గినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఎన్టీఏ ఇంకా వెల్లడించలేదు. అయితే, జేఈఈ జనవరి సెషన్ పరీక్షలు 2025 జనవరి 22 నుంచి 31 వరకు జరగనున్నాయి. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ %దీ%లో ఉన్న ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.అలాగే, న్యూమరికల్ వాల్యూ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ విధానం ప్రవేశ పెట్టారు. అంటే, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నల మాదిరిగానే ఈ ప్రశ్నలకు తప్పుల కోసం మార్కుల కోత ఉంటుంది. అదే విధంగా, వయోపరిమితి గురించి సడలింపులు తీసుకున్నారు. ఇప్పుడు 12వ తరగతి అర్హత ఉన్న ఎవరైనా వయసుతో సంబంధం లేకుండా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది, జేఈఈ పరీక్షా నగరాల సంఖ్యను 300 నుంచి 284కు తగ్గించారు. అంతేకాక, ఇతర దేశాల్లోని పరీక్ష కేంద్రాల సంఖ్యను 24 నుండి 14కు కుదించారు. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, హాంకాంగ్‌లోని పరీక్ష కేంద్రాలు తొలగించి, బహ్రెయిన్, జర్మనీ, ఇండోనేషియా, యుఏఈ లలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి..



ఎ÷-లాంట్ ఏర్పాటు , ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని అజ్ఞ శ్రీ బీ. వీ, కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు . ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, మాట్లాడుతూ కళశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన ద